## రెడ్ క్రాస్ మొబైల్ టెస్టింగ్ వ్యాన్ ప్రారంభించిన కలెక్టర్



భువనగిరి ప్రభాతవార్త: రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ మెడి కేర్ యూనిట్ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీకి అందజేసిన నూతన మొబైల్ టెస్టింగ్ వ్యాన్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ జెడాంగే ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో 60 సంవత్స రాలు పైబడిన వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. 2లో


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 13, డిసెంబర్ 2023 | 16 పేజీలు


# చలి పంజా



- చలి తీవ్రతతో తగ్గిన గృహ విద్యుత్ వినియోగం
- వేకువజామున చలిమంటలు
- స్వెట్టర్లు, మంకీ క్యాపులకు పెరిగిన డిమాండ్

ప్రభాతవార్త, సూర్యాపేట : రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. చలి పంజా విసురుతుండడంతో జన జీవనానికి ఇబ్బందిగా మారింది. సాయంత్రం 5 గంటలవగానే చలి ప్రారంభమవుతుంది. రాత్రి వేళల్లో చలి తీవ్రమవుతుండడంతో జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణం కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. చలికి తోడు మంచు కురుస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. చలి తీవ్రతతో జనం జలుబు, జ్వరాల బారిన పడుతున్నారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు, ఎసిలు, ఫ్రిజ్‌లు, ఎయిర్ కూలర్లు వాడడం లేదు. దీంతో విద్యుత్ వినియోగం తగ్గింది. ప్రతి ఒక్కరు మూలనున్న స్వెట్టర్లను బయటకు తీశారు. 2లో...





## సిఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా గుమ్మి చక్రవర్తి

చిట్యాల రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి చీఫ్ సెక్యురిటీ ఆఫీసర్‌గా చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన గ్రూప్ 1 అధికారి గుమ్మి చక్రవర్తిని నియమిస్తూ రాష్ట్ర డిజిపి రవి గుప్తా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. చక్రవర్తి గ్రూప్ 1 ఆఫీసర్‌గా 2012 13లో ఎంపికయ్యాడు. నాటినుండి డిఎస్‌పి, ఏసిపిగా ఆయన విధులు నిర్వర్తించాడు. గత కొంత కాలంగా నార్కొటిక్ విభాగంలో గ్రూప్1 అధికారిగా సోషల్ వెల్ఫేర్ విభాగంలో పనిచేసిన ఉద్యోగ విరమణ చేశారు. ఏపూర్ గ్రామానికి చెందిన గుమ్మి చక్రవర్తి సిఎం చీఫ్ సెక్యూరిటీ అధికారిగా నియామకం కావటం పట్ల ఆ గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నర్సింహాతో పాటు ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సార్ మా పాఠశాలకు రండి... బాధలు చూడండి

- రెండు రోజులుగా అంధకారంలో ఆదర్శపాఠశాల విద్యార్థులు
- సమాచారం తెలిపిన పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు
- చుట్టు జమ్ము మధ్యలో పాఠశాల, హాస్టల్ వసతి గృహాలు
- విషసర్పాల భయంతో విద్యను అభ్యసించలేక పోతున్నాం
- రక్షణ చర్యలను చేపట్టి మా ప్రాణాలను కాపాడండి సార్
- ఆదర్శపాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయుల గోస ఇది



పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్12,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాల ప్రక్కనగా జాలు నీటి కారణంగా పాఠశాల,హాస్టల్ వసతి గృహం చుట్టు భారీగా జమ్ము మొలవడంతో పాఠశాల తరగతి గదులోనికి జమ్ము ధూళి విద్యార్థుల కళ్లలో పడడం,రాత్రివేళ్లలో హాస్టల్ వసతి గృహంలోనికి విషసర్పాలు పాములు,తేళ్లు రావడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు నిత్యం ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని సరైన విద్యను అభ్యసించలేక పోతున్నామని,ప్రతిరోజు యమగండంగా ఉన్నదని ఆదర్శపాఠశాల విద్యార్థులు భయభ్రాంతులకు గురైతున్న సంఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని దుగ్యాల ఆదర్శపాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల గోస ఇది, రెండు రోజుల క్రితం ఆదర్శపాఠశాల ప్రాగంణంలో మధ్యాహ్నం సమయంలో పాఠశాల ఆవరణంలో ఓకేసారి భారీ ఎత్తున మంటలు చెలరేగిన సంఘటన వలన పాఠశాల ఆవరణంలో హాస్టల్ విద్యార్థులకు విద్యుత్ సరపరా అయ్యే తీగలు పూర్తిగా దగ్ధం అయినవి,అట్టి విషయంపై ఉపాధ్యాయులు విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం తెలిపిన పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేధనలు వ్యక్తం చేస్తున్నారు. 2లో..

# పంజా విసురుతున్న చలి!

మొదటి పేజీ తరువాయి

మంకీ క్యాపులు, స్వెట్టర్లు లేనిది బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మార్కెట్‌లో స్వెట్టర్లకు డిమాండ్ పెరిగింది. బ్లాంకెట్స్ కూడా విపరీతంగా జనం కొనుగోలు చేస్తున్నారు. వేకువజామున చలి మంటలు వేసుకుంటున్నారు. డిసెంబర్ మాసంలోనే చలి తీవ్రంగా ఉండడంతో జనవరిలో మరింత పెరగనుందని జనం ఆందోళన చెందుతున్నారు. కూల్ వాటర్ తాగడం తగ్గించారు. లేని పక్షంలో జలుబు చేసి ఇబ్బందులు పాలు కాక తప్పదు. వాటర్ హీటర్లకు డిమాండ్ పెరిగింది. ప్రతి ఒక్కరు రెండు పూటలా వేడి నీళ్లతోనే స్నానం చేస్తున్నారు. దీంతో కొంత మేరకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. చన్నీళ్లతో స్నానం చేయాలంటే జలుబు, జ్వరాల బారిన పడుతున్న నేపథ్యంలో వేడి నీళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రంగానే ఉంటుంది. తిరిగి సాయంత్రం ఐదు అవగానే చలి పెరుగుతుండడంతో చలి బారిన పడకుండా జనం చర్యలు తీసుకుంటున్నారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారు చలిని తట్టుకోలేక పోతున్నారు. డాబా ఇళ్లల్లో ఉంటున్న వారు మాత్రం కొంత మేరకు చలి నుండి ఉపశమనం పొందుతున్నారు. వేకువజామున కూడా ప్రయాణాలు చేయలేని పరిస్థితి నెలకొంది. మంచు కురుస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కనిపించడం లేదు. మున్ముందు మంచు మరింత కురిసే అవకాశం లేకపోలేదు. కార్తీక మాసంలో వేకువజామున చల్లటి నీళ్లతో తలంటుస్నానాలు చేసేందుకు జనం ఇబ్బంది పడ్డారు. చలి నీళ్లతో స్నానం చేస్తే పుణ్యఫలితాలు కలుగుతాయని ఆశించిన భక్తులకు చలి తీవ్రత అడ్డంకిగా మారింది. అయినప్పటికీ భక్తులు మాత్రం చన్నీళ్లతో స్నానం చేసేందుకే కొంత శాతం మేరకు మొగ్గు చూపారు. మంగళవారంతో కార్తీక మాసం ముగిసింది. దీంతో చన్నీళ్లతో స్నానం చేసే ఇబ్బంది తొలగింది. రాత్రి వేళల్లో రెండు, మూడు దుప్పట్లు కప్పుకుంటే తప్ప చలిని తట్టుకునే పరిస్థితి లేదు. ముఖ్యంగా వృద్దులు తీవ్ర చలికి తట్టుకోలేక పోతున్నారు. వాతావరణంలో మార్పు ఫలితంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి తీవ్రమవుతుంది. ఏది ఏమైనప్పటికీ జనవరి మాసంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశ ం లేకపోలేదు.

# రెడ్ క్రాస్ మొబైల్ టెస్టింగ్ వ్యాన్ ప్రారంభించిన కలెక్టర్




మొదటి పేజీ తరువాయి

జిల్లాలో రెడ్ క్రాస్ కార్యక్రమాలను విస్తృత పరచాలని, అలాగే వీలైనన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించాలని సూచించారు. రెడ్ క్రాస్ చేపట్టబోయే కార్యక్రమాలలో తాను తప్పకుండా పాల్గొనే విధంగా చూస్తాననని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ చైర్మన్ జి.లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ కమిటీ అధ్యక్షులు సద్ది వెంకట రెడ్డి, జిల్లా కమిటీ డైరెక్టర్లు షేక్ హమీద్ పాషా, జంపాల అంజయ్య, రెడ్ క్రాస్ సభ్యులు ఎస్పీ యుగంధర్ రావు, స్పందన, రామ్ రెడ్డి, విజయ్ కుమార్, జయలక్ష్మి, మచ్చందర్ తదితరులు పాల్గొన్నారు.

# సార్ మా పాఠశాలకు రండి....మా బాధలు చూడండి





మొదటి పేజీ తరువాయి

రెండు రోజులుగా హాస్టల్ వసతి గృహంలో విద్యుత్ సరపరా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తెలియజేశారు, 400లపైగా విద్యార్థులు ఉన్న ఆదర్శపాఠశాల ఆవరణంలోని జమ్ముల మద్యలో రైతులకు సంబందించిన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ తీగల వలన విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉన్నదని ప్రదానోప్యాదాయలు విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నపించుకున్న పట్టించుకోకుండా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రసుత్తం కూడా రెండో రోజుల నుంచి పాఠశాల మరియు హాస్టల్ వసతి గృహాలకు విద్యుత్ రాక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపిన నేటి వరకు కూడా స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, పాఠశాల, హాస్టల్ వసతి గృహం చుట్టు జమ్ము కారణంగా హాస్టల్‌లోనికి నిత్యం పాములు, తేళ్లు వస్తున్నాయని విద్యార్థులు మంచాల మీద నుంచి క్రిందకు దిగటానికి చాలా భయపడుతున్నామని విద్యార్థులు ఆందోళనలు చెందుతున్నారు, ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు మా పాఠశాలను సందర్శంచి ఏ ఒక్క విద్యార్థి కూడా విషసర్పాల భారిన పడుకుండా మా ప్రాణాలను రక్షించమని కన్నీళ్లతో వేడుకుంటునట్టువంటి పేదకుటుంబా విద్యార్థులు

## విష సర్పాల భారినుండి కాపాడండి సార్ విద్యార్థి:ఆరాధ్య

నేను కె.ఆరాధ్య ఆదర్శపాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాను మా తల్లిదండ్రులు, ఉపాద్యాయులు పాఠశాలలు దేహలయలు అన్నారు, కానీ మాకు ఈ పాఠశాలలో సంచరిస్తున్న విషసర్పాలు పాములు, తేళ్లనుచూస్తుంటే ప్రాణాలను తీసే యమశాలగా కనిసిస్తుందని విద్యారు ్దలు తమ భాదను వ్యక్తం చేశారు, ఇక్కడ విద్యను అభ్యసించాలంటే చాలా భయంగా ఉంది సార్, కావున పాఠశాల ఆవరణంలో ఉన్న జమ్ము, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలను తొలగించి మాకు రక్షణ చర్యలను తీసుకోమని విద్యార్థులు వేడుకుంటున్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల



**చిట్యాల రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడపాక యాదయ్య సతీమణి రెడపాక రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆ గ్రామంలోని రాములమ్మ నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి, నగదును ఆర్థికసహాయంగా అందజేశారు.

## యోగానందంను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రెడపాక యోగానందం ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మంగళవారం ఆ గ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బాధితుడు యోగానందం ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, నాయకులు బట్టు అయిలేష్, కోనేటి యాదగిరి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి సిపిఆర్‌ఓగా బోరెడ్డి అయోధ్య రెడ్డి నియామకం



**తుర్కపల్లి ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బోరెడ్డి అయోధ్య రెడ్డిని ప్రభుత్వం నియమించారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు బిడ్డ బోరెడ్డి అయోధ్య రెడ్డి గతంలో సీనియర్ జర్నలిస్ట్‌గా పలు పత్రికల్లో పని చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధిగా, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేశారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన అయోధ్య రెడ్డికి ముఖ్యమంత్రి సీపీఆర్‌ఓగా నియమించడం పట్ల మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు హర్షాన్ని వ్యక్తం చేశారు. మారుమూల చిన్న గ్రామం నుండి తన ప్రయాణాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి సిపిఆర్‌ఓగా నియామకం కావడం ఆయన కృషి పట్టుదలకు నిదర్శనమని పలువురు కొనియాడారు.

# గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ప్లాట్లు రిజిష్టర్ చేయవద్దని వినతి



**మోత్కూర్ ప్రభాతవార్త:**

మంగళవారం పాటిమట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున మోత్కూర్ సబ్ రిజిస్టర్‌కి పాటిమట్ల క్రాస్ రోడ్డులో గల ప్లాట్లు గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా రిజిస్ట్రేషన్ చేయకూడదని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, ఉపసర్పంచ్ కోత్తోజు కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు చిరుముర్తి యాదయ్య, బట్టు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో భాషా ప్రమాణాలు పెంపొందించాలి

### జిల్లా విద్యాశాఖాధికారి భి.భిక్షపతి

*గుర్రంపోడ్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించాలని దీని వల్ల వారు అన్ని సబ్జెక్టుల్లో విద్యా ప్రమాణాలను సులభంగా సాధిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి బి.భిక్షపతి అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణా సమావేశంలో మాట్లాడారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదవడం, వ్రాయడం చతుర్విద ప్రక్రియలు చేయించడంలో ఉపాధ్యాయులు పిల్లలకు అర్థమయ్యేలా బోధనలో మెళకవులు పాటించాలని అన్నారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న అకాడమిక్ బబుల్‌లో నెలరోజుల పాటు ఆరు అంశాలను అమలు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. టీచర్ సపోర్టింగ్ గ్రూప్‌లో విద్యార్థుల్లో సామర్థ్యాల సాధనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. లైబ్రరీ కార్నర్‌లను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చదవడం అనే సామర్థ్యాన్ని పెంపొందించాలని అన్నారు. ఉపాధ్యా యులు తప్పనిసరిగా టిఎల్ఎంను ఉపయోగించి బోధన చేయాలని



అన్నారు. పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్, పీరియడ్ ప్లాన్‌ల అనుసంధానంతో బోధన జరపాలని అన్నారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు, తల్లిదండ్రులతో మంచి సంబందాలు కల్గి ఉండాలని, విద్యార్థుల మనోభావాలను దెబ్బతినేలా మాట్లాడ కుండా సున్నితంగా వారిని చదువువైపు ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశం లో మండల విద్యాధికారి తరి రాము, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎ. యాదగిరి, రిపోర్ట్ పర్సన్ పి. యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ మృతికి ఎమ్మెల్యే వేముల ఘన నివాళి

*చిట్యాలరూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటి డైరక్టర్ కొండే శ్రీశైలం, కొండే వెంకటేష్ మాతృమూర్తి కొండే లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆ గ్రామంలోని లక్ష్మమ్మ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.

### వెంకటేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన పాలెం వెంకటేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.మంగళవారం ఆ గ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బాధితుడు వెంకటేశ్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని సూచించారు. అనంతరం వైద్య



ఖర్చుల నిమిత్తం నగదును ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాలెం కృష్ణ, ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామి, సీనియర్ నాయకులు తాటి రవీందర్, మాజీ సర్పంచ్ గడకారి సైదులు, కోశాధికారి బండ శేఖర్ , నాయకులు గోపగోని సత్తయ్య, పాలెం అంజయ్య, పాలెం వెంకటేశ్, బండ రమేష్, బండ మహేష్, బాతరాజు శ్రీను, మందుల కిష్టయ్య, ఎరసాని సైదులు, మందుల సత్తయ్య, మందుల జంగయ్య, గోపగోని మల్లయ్య, కూరాకుల యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఐఎన్‌టీయుసీ నియోజకవర్గ అధ్యక్షునిగా అన్వరుద్దీన్ నియామకం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:*



ఐఎన్‌టీయుసీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా హాలియా మున్సిపాలిటీకి చెందిన షేక్ అన్వరుద్దీన్ నియామకమయ్యారు. ఈసందర్భంగా మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్నలు అన్వరుద్దీన్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా అన్వరుద్దీన్ మాటాడుతూ ఐఎన్‌టీయుసీ, కాంగ్రెస్ ఖపర్టీ బలోపేతానికి కృషి చేస్తానని, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియమాకానికి సహాకారించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఐఎన్‌టీయుసీ, జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి, కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

### బునాదిగాని కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే

*బీబీనగర్, డిసెంబర్, 12 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామంలోని బునాగాది గాని కాలువను మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్క ఆకులను సత్వరమే తొలగించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బునాదిగాని కాలువ బొల్లెపల్లి కాలువల్లో పేరుకున్న గుర్రపు డెక్క ఆకులను సొంత నిధులతో తొలగించి రైతులకు నీరు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని, ఇందుకు స్థానిక నాయకులు పనిచేయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణ, టంటం లక్ష్మయ్య, సందిగారి బస్వయ్య, పంజాల పెంటయ్య, పంజాల వెంకటేశం, జిట్టా అమరేందర్‌రెడ్డి, గండు బస్వయ్య, రక్తని కృష్ణ, బద్దం వాసుదేవరెడ్డి, ఆలేటి రాము, కొండల్, కాసుల మహేష్, రాజేందర్ నాయక్, పల్లా భాస్కర్‌రెడ్డి, జంగయ్య, ఐలయ్య, బాలనర్సింహా, కొండల్‌రెడ్డి తదితరులున్నారు.

# మున్సిపల్ చైర్మన్ పరామర్శ

**చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన వెలిమినేటి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కుక్కల మోహన్, తాడూరి చంద్రం, గంటా శ్రీనివాస్‌రెడ్డి, వరకంతం నర్సిరెడ్డి తదితరులున్నారు.



# ఎమ్మెల్యే జైవీర్‌కు శుభాకాంక్షల వెల్లువ

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:*



నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్‌రెడ్డి ఎన్నికై మొదటి సారి నియోజకవర్గానికి రావడంతో పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో పుష్పగుచ్చం అందజేసి శాలువాలు కప్పి సన్మానించారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అధ్వర్యంలో 6వ వార్డుకు చెందిన మహిళలు జైవీర్‌ను కలిసి శుభాకాంక్షు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపసిన వారిలో జిల్లా మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, అర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరమళ్ల కృష్ణయ్య, తేలపోలు శేఖర్, కరుణాసాగర్, దామోదర్, మంచుకొండ శ్రీనివాస్, చిట్టిపోలు యశ్వంత్, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, కొత్తమాసు శ్రీనివాస్, గణేస్, బచ్చు వెంకన్న, సతీష్, అరవింద్, రాంబాబు, లింగయ్య, మహేష్, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం ప్రభుత్వ పాఠశాలలో దివీస్ స్కూల్ బ్యాగుల పంపిణీ

*చౌటుప్పల్, డిసెంబర్, 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సమకూర్చిన స్కూల్ బ్యాగులు, షూజ్‌లను ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కె.అశోక్, వి.రఘురామ్, మాజీ సర్పంచు మాచర్ల కృష్ణ, ప్రధానోపాద్యాయులు దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

**చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్ర తపాలా కార్యాలయంలో గ్రామాల్లో ప్రజలకు తపాలా శాఖ తరుపున పలు సేవలందిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం విక్షణతకు ముగింపు పలికి గ్రామీణ తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని భారత గ్రామీణ తపాలా సిబ్బంది యూనియన్ నాయకులు వడ్లకొండ రాజ్‌కుమార్, దొంతి శ్రీకాంత్, పురం శివకుమార్, చిందుల రంజిత్‌కుమార్, క్రాంతికిరణ్ డిమాండ్ చేశారు. చెన్నారావుపేట పోస్ట్ ఆఫీస్ ఎదుట సిబ్బంది సమ్మెపై గ్రామీణ తపాల సిబ్బంది సమ్మెపై డివిజన్ స్థాయిలో అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ సహా



సీనియారిటీ ప్రకారం ఇంక్రిమెంట్లు అన్ని ప్రయోజనాలను తక్షణం మంజూరు చేయాలని, రెగ్యూలర్ ఉద్యోగులు ఇచ్చినట్లు వెయిటేజ్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో మాక్ అసెంబ్లీ



**చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

స్థానిక అమీనాబాద్ మోడల్ స్కూల్లో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా మారి నమూనా సభ కార్యక్రమాలు జరిగే తీరును కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రశ్నల రూపంలో సందిస్తూ సభ కార్యక్రమాన్ని మేధోవంతంగా నిర్వహించారు. ప్రశ్నలు అడిగి తీరు, సమాధానాలు చెప్పిన పద్ధతి విశేషంగా ఆకట్టుకున్నాయి. నేటి విద్యార్థులకు సమకాలిన అంశాల పట్ల, రాజకీయ అవగాహన, ప్రభుత్వ నిర్ణయాలు సులభంగా ఈ కార్యక్రమం ద్వారా అర్ధవంతంగా బోధించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నోడల్ ఉపాధ్యాయుల ఫోరమ్ నిర్వహించింది. రాజేందర్, హర్షిత,, రవిశంకర్, రాజు, కుమారస్వామి తదితర ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు.

## కాకతీయ యూనివర్సిటీలో డాక్టర్ ఈదునూరికి ఘనసన్మానం



**నెక్కొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

కాకతీయ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగము నుండి డాక్టరేట్ పొందిన డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లుకు ప్రపంచ వికలాంగుల వారోత్సవాలను పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో సెనేట్ హాల్‌లో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫేసర్ తాటికొండ రమేష్ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫేసర్ శ్రీనివాసరావు యూనివర్సిటీ ప్రొన్సిపాల్ ప్రొఫస్త్రర్ బి.సురేష్‌లాల్. కేయూ వికలాంగుల సెల్ డైరెక్టర్ ఏ.రాజు, డా. లింగుదారి రాజేశ్వరరావు, వికలాంగుల సంఘం అధ్యక్షులు సాంబశివరావు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద మంగళవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 500 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సత్యనారాయణ, నంగునూరి కృష్ణమూర్తి, బెజుగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, బెజుగం సత్యనారాయణ, మార్ధ జగదీష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, నంగునూరి సోమయ్య, బెజుగం చంద్రశేఖర్, పుల్లూరు శ్రీను, బుడుమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, బెజగం నాగభూషణం, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతినెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొని పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్ధం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్ధం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.

## అభ్యసన సాధన అంశాలను పెంపొందించాలి

**గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

తరగతుల వారీ అకడమిక్ సామ ర్థ్యాల ఆధారంగా అభ్యసన సాధన అంశాలు పెంపొం దించే విధంగా ఉపాధ్యాయులు భోధన చేయాలని గూడూరు నోడల్ హెచ్‌ఎం చీర భిక్షపతి కోరారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సాంఘీకశాస్త్ర పాఠ్యాంశాలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రతినిత్యం తరగతులకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుడు చంద్రమౌళి 'ఉన్నతి' ఆధారంగా మాదిరి పాఠాన్ని బోధించి ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో సిఆర్‌పి మహబూబలి, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన ఉన్నతపాఠశాలల సాంఘీకశాస్త్రం భోధించే ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

**నకిరేకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



నల్గొండ జిల్లా నిడమనూరుకి చెందిన నేలపట్ల కొండల్ గత వారం రోజుల క్రితం బైక్ పై వెళ్తుండగా ప్రమాదం జరగటంతో నిమ్స్ హాస్పిటల్‌లో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు. ఏ ఆధారంలేనీ ఈ నిరుపేద కుటుంబం చికిత్సకు సహాయం చేయమని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సంప్రదించారు. ఈమేరకు మంగళశారం నకిరేకల్ లో వీరికి 20,200 సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. కొండల్ కుటుంబ సభ్యులు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, కృష్ణప్రసాద్, సైదులు, విష్ణు, రాంబాబు, మిస్కిన్, నరేందర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఫౌండేషన్ ప్రతినిధి నరేష్ మాట్లాడుతూ మేము ప్రతి నెల 200 రూపాయలు జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇద్దరితో 3సం.ల క్రితం ప్రారంభం అయిన ఈ గ్రూపు నేటికీ 200 సభ్యులకి చేరటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇక ముందు ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శించిన చిరుమర్తి

**నకిరేకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



హైదరాబాద్ యశోద హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ గారిని మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కలిసి పరామర్శించారు. ఈంసదర్భంగా కేసీఅర్ గారు త్వరగా కోలుకోవాలని, భగవంతుడి ఆశీస్సులు కేసీఆర్‌గారిపై ఉంటాయని ఆయన కాంక్షించారు.

## కష్టమర్ సర్వీస్ ప్రారంభం

**నకిరేకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



నకిరేకల్ పన్నాలగూడెం సెంటర్‌లో గల యస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా ఎస్‌బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ ని నూతనంగా ప్రారంభించారు. బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పద్మావతి,నల్గొండ ఎఫ్ఐ డిప్యూటీమేనేజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ గారు మాట్లాడుతూ ఠీఃఎ బ్యాంక్ వినియోగదారులు బ్యాంక్ పని రోజులలో మరియు సెలవు రోజులలో ప్రతి రోజు తమ సర్వీస్ పాయింట్ కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది తమ సర్వీస్ పాయింట్ సేవలను ఉపయోగించుకోగలరని సూచించారు.

# ఎమ్మెల్యే వేములను కలిసిన బొంగోనిచెర్వు కాంగ్రెస్ నాయకులు



*చిట్యాల రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

నకిరేకల్ఎమ్మెల్యే వేముల వీరేశం చిట్యాల మండలంలోని బొంగోనిచెర్వు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నకిరేకల్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తమ గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ గునమల నరేష్,రామాలయం చైర్మన్ సామిడి సాయికృష్ణారెడ్డి వార్డు సభ్యులు సామిడి యాదిరెడ్డి కట్ట కిరణ్ శ్యామల నాయకులు కందాటి మహేందర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, సురుగురు క్రిష్ణారెడ్డి, కందాటి మాధవరెడ్డి, యనమల అంజయ్య, తీగల శ్రీధర్‌రెడ్డి, బండారు రాఘవరెడ్డి, యానాల రాంరెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, గడ్డం యాదిరెడ్డి, యంపల్ల సత్తిరెడ్డి,కట్ట దయ , కట్ట నరసింహ,కొలను బుచ్చిరెడ్డి, కందాటి వెంకట్‌రెడ్డి, కొలను లింగారెడ్డి, బండారు శ్రీకాంత్‌రెడ్డి, సామిడి బాబురెడ్డి, ఎనమల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు

*చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*




ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఈనెల 14న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 నుండి 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు చెస్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నారు. ఈ క్రీడా పోటీలు నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ పక్షాన నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు అర్బిటర్‌గా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాడు కె. కరుణాకర్‌రెడిన, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వాసుదేవరావులు నిర్వహిస్తారు. ఈ పోటీల్లో సూర్యాపేట, భువనగిరి, మరియు నల్లగొండ జిల్లా నుండి 60 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలి

*చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

చిట్యాల మున్సిపాలిటీలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో నల్లగొండ అగ్నిమాపక అధికారి సత్యనారాయణరెడ్డి అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు భయపడకుండా మంటలను ఎలా ఆర్పి వేయాలో అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలక్ట్రిక్ వస్తువులను గాని, లిఫ్టులో వెళ్ళడం గాని చేయకూడదని ఇంటిలో గ్యాస్ లీకైనప్పుడు ఆందోళన చెందవద్దని గ్యాస్ సిలిండర్‌పై కాటన్ క్లాత్‌తో మూసివేయడం ద్వారా మండలను అదుపు చేయవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఫైర్ సిబ్బంది మరియు పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్‌రెడ్డి పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏఓ పోల గోవర్ధన్,రాము ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన వెలగపూడి కర్ణాకర్‌రావు

*గుర్రంపోడ్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

నడికుడ గ్రామానికి చెందిన కలకొండ యాదయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి రూ. 10వేలు అయితరాజు సైదులుకి రూ.5వేలు ఆర్థిక సహాయం చేసి నడికూడ గ్రామంలో సమస్యల గురించి తెలుసుకొని నడికూడ గ్రామాల్లో వెలగపూరి కరుణాకర్‌రావు పర్యటించారు. వీరితోపాటు నడికూడ ఎంపిటిసి కలకొండ కళ్యాణ్ చక్రవర్తి, సర్పంచ్ యం.డి.సత్తార్, మాజీ వైస్ ఎంపిపి వడ్డగోని యాదగిరి, మాజీ సర్పంచ్ అయితరాజు జానయ్య, టంగుటూరి సురేష్, మధనబోయినశంకర్, తిరుమల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.



## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో పోగుల రాములమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం వారి నివాసానికి వెళ్ళి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

## సిసి రోడ్డు ఏర్పాటు చేసిన అంబటి తరుణ్‌రెడ్డి

*బీబీనగర్, డిసెంబర్, 12 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం పెద్ద పలుగు తండా, బొడ్కా తండా, చిన్న పలుగు తండాలకు చెందిన దుర్గమ్మ ఎల్లమ్మ గుడి చుట్టూ ఉన్న సమారు రూ.2 లక్షల విలువచేసే సిసి రోడ్డు పనులను బిజెపి యువమోర్చా రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్‌రెడ్డి మంగళవారం వేయించారు. ఈ సందర్భంగా బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు బర్మావత్ శ్రీను, గిరిజన మోర్చా నాయకులు బాలు, శ్రీను, వెంకన్న, వీరన్న, సుధాకర్ నాయక్‌లు మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి పనుల్లో తన వంతు సహాయ సహాకాలు అందించిన తరుణ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## రాయడంలో విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ


*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాయడంలో శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ హ్యాండ్ రైటింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మిరాజ్ అహ్మద్ మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని కాంప్లెక్స్‌లా ప్రాథమిక స్థాయి, ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు లూసిడా హ్యాండ్ రైటింగ్ శిక్షణ 40 రోజుల పాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 20 మంది విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా సలహాదారుడు ప్రెసర్ లింగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు మాలతి, స్వరూపారాణి, బాలమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టీయుకు రాజీనామా... యుటిఎఫ్‌లో చేరిక

*అనంతగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*




అనంతగిరి మండల ఎస్టీయు అధ్యక్షుడుగా పనిచేస్తున్న సాదె సురేష్ మంగళవారం ఆ సంఘానికి రాజీనామా చేసి యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు మండవ ఉపేందర్‌ల సమక్షంలో యుటిఎఫ్‌లో చేరారు. గత కొన్నేళ్ళుగా ఎస్టీయు సంఘంలో ఆయన పలు పదవులను నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ యుటిఎఫ్ నాయకత్వం, పనితీరు పట్ల ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. యుటిఎఫ్ సంఘం సిద్ధాంతాలకు అనుసరించి సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కాగా సురేష్ యుటిఎఫ్‌లో చేరడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిట్ కమిటీ సభ్యులు టిఎ జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోదాడ మండల భాద్యులు మాతంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాన్ని పరిశీలించిన ఆర్డీవో

*కోదాడ రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



కోదాడ పట్టణంలోని బాపూజి శాఖా గ్రంధాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ పరిశీలించారు. గ్రంధాలయంలో నెలకొన్న సమస్యలను పాఠకులను అడిగి తెలుసుకున్నారు. గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు అందుబాటులో ఉన్న పుస్తకాలు, కావాల్సిన పుస్తకాలను సబ్జెక్టుల వారీగా అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు గ్రంధాలయంలో మరుగుదొడ్ల సమస్య, ఫర్నిచర్‌తో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ తదితర సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. కాగా ఆయన స్పందించి సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఆర్డీవో స్వయంగా వచ్చి నిరుద్యోగులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి భరోసా ఇవ్వడం పట్ల నిరుద్యోగులు ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పాఠకులు ఉన్నారు.

## మంత్రిని కలిసిన మేడి హరికృష్ణ

*చిట్యాల, డిసెంబర్12, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను యువజన



సంఘాల జిల్లా కార్యదర్శి మేడి హరికృష్ణ హైదాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి:

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నియోజకవర్గ లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరూ కూడా మధ్యదళారులను, ఎవరిని కూడా ఆశ్రయించవద్దని అన్నారు. అలా ఎవరినైనా ఆశ్రయించి ప్రభుత్వ పథకాల కోసం డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే వారికి ప్రభుత్వ పథకాలు అందవని పేర్కొన్నారు. ప్రభుత్వ



పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే లబ్ధిదారులు తమకు గానీ అధికారులకు గానీ తెలియజేయాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి రాభోయే రోజుల్లో జిల్లాను హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తామన్నారు. ఇందుకు అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజక వర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో చర్చించడం జరిగిందన్నారు.

ఇటీవల వరకు ఎన్నికల కోడ్ ఉండడంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు అంద లేదని, ఎన్నికల కోడ్ ముగియడంతో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగానే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కు లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో



హనుమకొండ, కాజీపేట మండ లాల తహసీల్దార్లు విజయ్‌కుమార్, బావ్‌సింగ్, కార్పొరేటర్లు, పోతుల శ్రీమన్నారాయణ, శ్రీమాన్ తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ, రజాలి పాల్గొన్నారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోండి

**- ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**- వరంగల్ పోలీస్ కమీషనర్‌ని కలిసిన మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ పోలీస్ కమీషనర్‌ని కోరారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో వెళ్లి సిపిని అంబర్ కిషోర్‌ఝాను కలిశారు. ఈ సందర్భంగా ఆయన సీపీతో మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శిలాఫలకాన్ని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అనుచరుల ధ్వంసం చేయడం పట్ల చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గత ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం పరిపాలన సౌలభ్యం దృష్ట్యా నియోజక వర్గ కేంద్రంలో శాసన సభ్యులకు అధికారికంగా క్యాంపు కార్యాలయాలకు నిర్మించారని వివరించారు. ఆ క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించారని తెలిపారు. నాడు మాజీ పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా ప్రారంభం సందర్భంగా వేసిన శిలాఫలకాన్ని మొన్న జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ధ్వంసం చేయడం చట్టరీత్యా రాజ్యాంగ విరుద్ధమని వివరించారు. కావున తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ వారు ప్రభుత్వ ఆస్తులను దౌర్జన్యంగా



ధ్వంసం చేసి వారిపై చర్యలు తీసుకోగలరు. అంతే కాకుండా సంఘటనకు పాల్పడిన వారిని ప్రోత్సహించిన వారిపై రాజ్యాంగ బద్ధంగా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మేయర్ గుండు సుధారాణి, కూడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, టీజీప రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డి, పశ్చిమ కోఆర్డినేటర్ జనార్ధన్‌గౌడ్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# బాలికలు దేన్నైనా సాధించగలరు

మొదటి పేజీ తరువాయి

మంగళవారం ఖిల్లా వరంగల్‌లోని ఏకశిలా పార్కులో నేక్కొండ, పర్వతగిరి కేజీబీవీ బాలికలకు ర్యాపెలింగ్, ట్రీ ల్యాడరింగ్ వంటి సాహసోపేతమైన కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు వారి భవిష్యత్ తీర్చి దిద్దుటకు వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుటకు కేంద్ర ప్రభుత్వం బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని 2015 ప్రారంభించినట్లు తెలిపారు. బాలికలకు సాహసోపేతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన ఇదిసాధ్యం కాదు, అనే దాని నుండి ఏదైనా సాధించగలం అనే ధైర్యాన్ని ఇంటి కార్యక్రమాలు చేయడం వల్ల కలుగుతుందని అన్నారు. కొండను చూసినపుడు పెద్దదిగా కనిపిస్తుంది. కాని ఒక్కొక్క అడుగు వేస్తూ కొండను ఎక్కగలం అనే ధైర్యాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నామని కలెక్టర్ ఆనందాన్ని




వ్యక్తం చేశారు. ప్రతి పనిలోనూ ఇదే సంకల్పంతో ముందుకువెళ్లినట్లయితే ఆడపిల్లల ఆత్మస్థైర్యంతో పాటు పట్టుదలతో భవిష్యత్‌కు బాటలు వేస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద మాట్లాడుతూ బాలికల సంఖ్య తగ్గడం వలన సృష్టి వైపరీత్యాలు సంభవించే ప్రమాదం ఉంటుందని, ప్రతి తల్లిదండ్రి ఆడైనా, మగైనా పిల్లలుగానే చూసే విధంగా మార్పు రావాలని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి మాట్లాడుతూ బాలికలకు ఆత్మరక్షణ చాలా అవసరం, బాలికలు చదువుతో పాటు సాహసోపేత కార్యక్రమాల్లో పాల్గొనడం వలన వారికి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 30 మంది నెక్కొండ, పర్వతగిరి కేజీబీవీ బాలికలకు కలెక్టర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావు, పావని, ట్రైనర్ అస్మిత, ఆనంద్, విష్ణు, అఖిల్, సంబంధితాధికారులు, బాలికలు పాల్గొన్నారు.



# మాడ వీధుల నిర్మాణ పనులను ప్రారంభించండి

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- బాలసముద్రం:



భద్రకాళి ఆలయం మాడ వీధుల పనులను వెంటనే ప్రారంభించాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అధికారులు ఆదేశించారు. మంగళవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలోని సమావేశ మందిరంలో కూడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా, ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ అధిఆధికారులు, అర్చకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని సమర్థ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించడానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని, మాడ వీధుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 కోట్లను మంజూరు చేయడం జరిగిందని, ఆలయం చుట్టూ 60 శాతం నిర్మాణ పనులు చేపట్టడానికి తొలి దశలో భాగంగా రూ.11 కోట్ల పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినందున అట్టి పనులను వెంటనే ప్రారంభించుటకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంఒల కార్పొరేటర్లు శ్రీమాన్, తోట వెంకటేశ్వర్లు, కూడా సిపివో అజిత్‌రెడ్డి, భద్రకాళి ఆలయ ఈవో శేషుభారతి, ఈఈ భీమ్‌రావు, స్మార్ట్‌సిటీ పిఎంసి ఆనంద్‌ఒలేటి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలన

వెంకటాపురం(నూగూరు),డిశంబర్12,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముత్తారం,సీతారాంపురం,తిప్పాపురంలో నూతనంగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్ మంగళవారం నాడు పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకి సూచనలు చేశారు నూతనంగా ఇక్కడ పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించడంలో ఆయా ప్రాంతాల్లో పోలింగ్‌కి సంబంధించిన ఇబ్బందులపై అరా తీసి అక్కడ పోలింగ్ కేంద్రాలు నిర్వహిస్తే చేపట్టాల్సిన ప్రణాళికపై నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకి పంపనున్నట్లు తెలిపారు.అనంతరం అక్కడ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో ముచ్చటించారు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదలకి కృషిచేయాలని మూరుమూల ప్రాంతాలు అయిన ఇక్కడ విద్యార్థులు విద్యలో ముందు ఉండేలా కృషిచేయడంతోపాటు హాజరుశాతం పెంచాలన్నారు అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకి సూచించారు ఈకార్యక్రమంలో తాహశీల్దార్ సమ్మయ్య,డిప్యూటితాహశీల్దార్ మహేందర్,ఎంపిడివో బాబు స్థానిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ప్రయాణ సౌకర్యాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :



ఆర్‌టీసీ బస్టాండ్‌లో బస్సులో ప్రయాణిస్తున్న మహిళల ప్రయాణ సౌకర్యాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ శివ లింగయ్య ప్రయాణీకులతో మాట్లాడుతూ ఆర్‌టీసీ అధికారులు అందిస్తున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా కండక్టర్‌తో మాట్లాడుతూ మహిళా ప్రయాణీకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణం కొనసాగించుటకు వారికి సహకరించాలని సూచించారు. ఇప్పటివరకు సుమారు 52వేల మంది మహిళా ప్రయాణీకులు మహాలక్ష్మీ పథకం ద్వారా జిల్లాలో ప్రయాణం కొనసాగించారని తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్‌టీసీ డిపో మేనేజర్ వెల్దండ జ్యోత్స్న, సిబ్బంది ఉన్నారు.

# ఆలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా

## -ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*గుండాల ప్రభాతవార్త:*

నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన నాయకుడిగా కాకుండా మీ సేవకుడిగా పనిచేస్తానని ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గుండాల మండల కేంద్రంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ ముందు ఇచ్చిన ఆరు హామీలలో రెండు అమలు చేశారని, మిగతా హామీలు పూర్తి చేసి, ప్రతి గ్రామంలో ఎలక్షన్ల హామీలు అమలయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు, దివ్యాంగు లకు, యువకులకు, పింఛన్దారులకు, నిరుద్యోగులకు మంచి జరుగు తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి చెందు తాయని అన్నారు. ఇప్పటికే మహిళలకు ప్రభుత్వ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని, దీంతోపాటు రూ.500లకే గ్యాస్ సిలిండ్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఎలక్షన్ ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి, శంకుస్థాపనలు చేసినవన్నీ కూడా ప్రజలను మభ్య పెట్టడానికి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందిస్తూ, రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామని అన్నారు. గుండాల మండలం సస్యశ్యామలం ఉండేందుకు



దేవాదుల కాలువ ద్వారా నీరు అందించి ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి, మండల కాంగ్రెసన పార్టీ అధ్యక్షుడు ఏలూరు రామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, మాజీ జెడ్పీటీసీలు విశాలక్ష్మి, గోల్కొండ యాదగిరి, మాజీ ఎంపీపీ రావుల హరిత దేవి, నూనె ముంతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు అంటే నాకు మక్కువ..

-విద్యార్థి దశలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో కప్ తీసుకొచ్చా

-ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*రాజాపేట ప్రభాతవార్త:*



క్రీడలు అంటే ఎక్కువ మక్కువ అని, విద్యార్థి దశలో గజ్వేల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో కప్ తీసుకొచ్చానని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. రాజాపేట మండలం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర తొమ్మిదవ బాలుర స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడాకారులను కలిసి అభినందనలు తెలిపి విద్యార్థులతో కబడ్డీ, వాలీబాల్ గేమ్స్ ఆడారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మెమొంటో అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం పెరగడంతో పాటు మెదడు మరింత చురుకుదనం పెరుగుతుందని, విద్యలో కూడా రాణిస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలు మారుమూల మండలమైన రాజాపేటలో నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ఆలేరు నియోజకవర్గంలో నిర్వహించడం అభినందనీయమన్నారు.



# విజయవంతంగా ముగిసిన గురుకుల రాష్ట్ర స్థాయి క్రీడలు

*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంకు సంబంధించిన 9వ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ రాష్ట్ర వ్యాప్తంగా 4 వేదికల్లో ఈనెల 9 నుండి 12 తేదీ వరకు నిర్వహించగా ముగింపు సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా నాలుగోవ రోజు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాజాపేటలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ ఫైనల్ అండర్ 19 ఇయర్స్ విభాగంలో సింగూరి జట్టుపై లింగాల జట్టు విజయం సాధించింది. కబడ్డీ అండర్ 17 ఇయర్స్ ఫైనల్లో మంథని జట్టుపై మునుగోడు జట్టు విజయం సాధించింది. కబడ్డీ అండర్ 14 ఇయర్స్ ఫైనల్లో మణుగూరు జట్టుపై విపనగండ్ల జట్టు విజయం సాధించింది. ఫైనల్ వాలీబాల్ అండర్ 17 ఇయర్స్ ఫైనల్లో మంథని జట్టుపై మునుగోడు జట్టు విజయం సాధించింది. కబడ్డీ అండర్ 14 ఇయర్స్ ఫైనల్లో మణుగూరు జట్టుపై విపనగండ్ల జట్టు విజయం సాధించింది. ఫైనల్ వాలీబాల్ అండర్ 17 ఇయర్స్ ఫైనల్లో సిరిపూర్ జట్టుపై సింగూరు జట్టు విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ అండర్ 17 ఇయర్స్ ఫైనల్ నల్లవాగు జట్టుపై మునుగోడు జట్టు విజయం సాధించింది. బాల్ బ్యాడ్మింటన్ అండర్ 19 ఇయర్స్ ఫైనల్ మిర్యాలగూడ జట్టుపై పరిగి జట్టు విజయం సాధించింది. మంగళవారం ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ ముగింపు కార్యక్రమానికి వచ్చి సందేశం ఇచ్చి క్రీడాకారులకు బహుమతులు బహుకరించారు. వీరితోపాటు భువనగిరి ఆర్డిఓ అమరేందర్, రాజాపేట తహసిల్దార్ దామోదర్, రాజాపేట ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశరావు, రాజాపేట సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఎస్పై సుధాకర్ రెడ్డి, రాజాపేట పిడి గవ్వల రాములు, పీఈటీ రాజాపేట ఉపాధ్యాయ బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు. యాదాద్రి ప్రాంతీయ సమన్వయ అధికారిణి ఎన్.రజిని, యాదాద్రి జిల్లా సమన్వయ అధికారి శ్రీరామ్ శ్రీనివాస్, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. నరసింహచారి, ఏడు విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ క్యారమ్స్, చెస్ క్రీడలను పర్యవేక్షించారు. ఈ క్రీడల ఓవరల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ పర్యవేక్షణలో వివిధ విభాగాలలో ఘనంగా క్రీడలను నిర్వ హించారు. పండుగ వాతావరణంలో ఉత్సాహంగా రాష్ట్రస్థాయి క్రీడలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో గ్రామ శ్రీ అయ్యప్ప స్వాముల సన్నిధానం సమిష్టి 15వ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను పెండెం శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ అయ్యప్ప స్వామివారిని అనంతరం శ్రీ గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, శ్రీ అయ్యప్ప స్వామికి అధాంగ పూజ, అష్టోత్తర శతనామావళి పూజ, ధూపము, దీపము, నైవేద్యము, మంత్రపుష్పము, ఆత్మ ప్రదక్షణ, అయ్యప్ప స్వామి శరణు ఘోష, భూతనాథ స్తోత్ర మంత్రావళి, మంగళహారతి నిర్వహించి స్వామివారికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి, పడిని వెలిగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాచారం గ్రామం అంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బల్ల కాళిదాసు, వెంకటేష్, లక్ష్మణ్, శివ, కిషన్, రాగిరి శ్రీనివాస్, సత్యనారాయణ, ఆన్‌రెడ్డి మల్లారెడ్డి, నాగరాజు, ఇప్పసోములు, బర్ల శ్రీశైలం, కాయతి నర్సిరెడ్డి, బేజారి బాల్‌రాజ్, బర్మసిద్దులు, దడిగే వరుణ్, అన్ రెడ్డి మనీ, పాపారావు, భాస్కర్, రాజు, పత్తిపాటి ఆనంద్, పుట్ట ఆంజనేయులు, తిప్పారం నాగ, బ్రహ్మం, సుమారు 500 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# అభివృద్ధికి, అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలి

-ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*గుండాల ప్రభాతవార్త:*



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి మెలిసి ఇష్టంతో విధులు నిర్వహించి మండల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మండలంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం మండలంలో ఉన్న అధికారులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుండాల ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ బాబు, ఆలేరు ఎమ్మెల్యే బీర్లకు పలు అభివృద్ధి పనులను చేపట్టాలని కోరుతూ మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాను అమరావతి, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాస్, ఎస్ఐ యాకన్న, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నెమిల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలంలోని నెమిల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆర్‌బిఎస్‌కె(రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆలేరు) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులందరి ఎత్తు, బరువు నమోదు చేశారు. విద్యార్థినులకు డాక్టర్ జి.కవిత(ఎం.వో) ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య సమస్యలకి పరిష్కారాలు సూచించారు. డాక్టర్ బోడ ప్రశాంత్(ఎం.వో) విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారు ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, చక్కని ఆహారపుఅలవాట్ల గురించి చాలా చక్కగా వివరించారు. కన్ను, చెవి, ముక్కు, చర్మ సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనా రోగ్య సమస్యలు తీవ్రంగా ఉన్న వారిని భువనగిరి జిల్లా హాస్పిటల్‌కు సిఫార్సు చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు భారతి, ప్రసూన కుమారి, హసనోద్దీన్, మల్లేశ,వైద్య సిబ్బంది, ఫార్మసిస్ట్ సంగీత, ఎ.ఎన్.ఎం అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**...నేనావత్ చిరంజీవి**

**దేవరకొండ,12డిసెంబర్,(ప్రభాతవార్త):**



దేవరకొండ నియోజకవర్గంనుండి 30021 మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన ప్రభుత్వంలో క్యాబినెట్ హోదా కల్పించి గిరిజన బిడ్డకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన శక్తి రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ నేనావత్ చిరంజీవి మంగళవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతం మంత్రిత్వ శాఖకు నోచుకోలేదని బాలునాయక్‌కు మంత్రి పదవి ఇచ్చినట్లైయితే ఈ ప్రాంత అభివృద్ధితోపాటు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆలోచించాలన్నారు. 28 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నిస్వార్థంగా సేవలందించారని పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉన్నారని, పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటూ వచ్చారన్నారు. బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇస్తే మారుమూల ప్రాంతమైన దేవరకొండ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## వైభవోపేతంగా హనుమద్గాయత్రి తృతీయ మహాయజ్ఞం

**-హనుమాన్ స్వాముల భజనలు, పడి పూజా**

**-జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన తీదేడు**

**-వందలాదిగా తరలివచ్చిన స్వాములు**

**చింతపల్లి (ప్రభాతవార్త):**



చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో హనుమద్గాయత్రి తృతీయ మహా యజ్ఞం, పడి పూజా కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేతవత్ జయరాం గురుస్వామి మద్దిమడుగు పీఠాధిపతి కరకమల ములచే ఆంజనేయస్వామికి మహాయజ్ఞ కార్యక్రమం, పడి పూజా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సేవ, పతాకావిష్కరణ, శ్రీ మహా గణాధిపతి పూజ, స్వస్తి పున్యహవాచనం, అఖండ దీపారాధన, కంకణ ధారణ ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం శ్రీ హనుమద్గాయత్రి మహా యజ్ఞం, పూర్ణాహుతి మహానివేదన కార్యక్రమాల అనంతరం యజ్ఞ బిక్ష రోజా మోహన్, సీఈఓ, స్వర్ణ రోజు రాజ్ న్యూస్ చానెల్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ భక్తులు, స్వాములు వందలాదిగా తరలివచ్చి హనుమాన్ కృపకు పాత్రులైన్నారు. స్వాములు ఆట, పాటలతో భజనలు నిర్వహించి గ్రామాన్ని జై శ్రీరామ్ నామస్మరణతో భక్తులను ఊర్రుతలుగించారు. హనుమాన్ దీక్ష విధివిధానాలను తెలియజేస్తూ, హిందూ ధర్మాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరు మాలాదారణ చేపట్టాలని, మాల ధారణ విశిష్టతను తెలియజేస్తూ ప్రతి ఇంట్లో భగవద్గీత పారాయణం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సత్తయ్య శర్మ, సురభి కృష్ణమూర్తి శర్మ, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, ఏకుల రవి కుమార్, బొడ్డు ఆంజనేయులు, రాయప్రోలు మురళి, మహేశ్వరం, శివయ్య చారి, బత్తుల పరమేశ్, ముద్రు పాండురంగారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, హనుమాన్, స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బాలు నాయక్‌కు మంత్రిత్వ శాఖలో స్థానం కల్పించాలి

**...అఖిలభారత బంజారా సంఘం**

**దేవరకొండ,12డిసెంబర్,(ప్రభాతవార్త):**



ఇటీవల జరిగిన రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడు నేనావత్ బాలునాయక్‌కు రాష్ట్ర మంత్రి పదవి ఇవ్వాలని బంజారా సేవా సంఘం అధ్యక్ష, కార్య దర్శులు కేతావత్ లక్ష్మణ్‌నాయక్, కొర్ర శంకర్ నాయక్,సేవాలాల్ మహరాజ్ దేవాలయ కమిటి ప్రధాన కార్యదర్శి కేతావత్ పంతులాల్‌లు కోరారు. రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజన తెగకు చెందిన కోయ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చిన విషం తెలిసిందేనని,కానీ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగకు చెందిన లంబాడి సామాజిక వర్గానికి చెందిన నేనావత్ బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వడం న్యాయం అని వరన్నారు. 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ సీనియర్ నాయకుడిగా ,శాసన సభ్యుడుగా, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా పదవులు నిర్వహించారని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేశారన్నారు. ప్రజా సంఘాలలో ఎంతో అనుభవం కలిగిన ప్రజా నాయకుడు బాలు నాయక్ తాను పదవులలో ఉన్న సమయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడని నిజాయితీ పరుడు, అన్ని పదవులు నిర్వహించి నేటికీ స్వంత ఇల్లుగాని,ఎకరం భూమిగాని , ఇతర ఏ ఆస్తులులేని పేద నాయకుడు బాలు నాయక్ అని , ఇలాంటి మంచి నిజాయితీ పరుడైన ,ప్రజలకోసం పని చేసే వ్యక్తిఅయిన బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించి, లంబాడి సామాజిక వర్గానికి న్యాయం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రామావత్ ధరంసింగ్, గోపాల్‌సింగ్, పావ నాయక్,బిక్కు నాయక్, తుల్చా నాయక్, కొర్ర పాండు నాయక్, రామావత్ పాండు నాయక్, చందర్ నాయక్, ఇస్లావత్ గోప్యా నాయక్, నారాయణ నాయక్, పంతుల కేతావత్, సుక్కో నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సతీష్‌రెడ్డిని విధులనుండి తొలగించాలి

**....బిజెపి నాయకులు**


**దేవరకొండ,12డిసెంబర్,(ప్రభాతవార్త):**



సూర్యానాయక్ అనే వ్యక్తి మృతికి కారణమైన ఎస్ఐ సతీష్‌రెడ్డిని విధులనుండి తొలగించాలని భారతీయ జనతాపార్టీ దేవరకొండ నియోజకవర్గ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం పాలెం తండాకు చెందిన సూర్యా నాయక్ అనే వ్యక్తిని సివిల్ తగాదా విషయంలో విపరీతంగా కొట్టి ఆయన మృతికి కారణం ఎస్ఐ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వారం రోజులు గడవకముందే పోలీసులు కాంగ్రెస్‌పార్టీకి తొత్తులుగా మారిపోయారన్నారు.అధికార మదంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి ప్రోద్భలంతో విచారణ చేయాల్సిన పోలీస్ అధికారులు విచక్షణారహితంగా దాడి చేయడం,ఆయన మృతికి కారణం కావడం ప్రజా స్వామ్యానికే సిగ్గుచేటన్నారు. కోర్టులో తేల్చాల్సిన సివిల్ వివాదంలో ఎస్ఐ తలదూర్చడం , దాడి చేయడంతో సూర్యానాయక్ మృతి చెందాడని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు ఎస్ఐ సతీష్‌రెడ్డిపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని,ఆయనను శాశ్వతంగా విధులనుండి తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ వస్కుల సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సోనగంటి రవి, ప్రసాద్‌రెడ్డి, శంకర్, ఓబిజి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ దాసు, చందీశ్వర్, వాణిజ్య సెల్ కన్వీనర్ అర్థం రమేష్, శంకర్,పాల్గొన్నారు.

# దేవరకొండ జిల్లా ఏర్పాటుకోసం ఎమ్మెల్యేకు బిజెపి వినతి

**దేవరకొండ,12డిసెంబర్,(ప్రభాతవార్త):**



అన్ని అర్హతలు ఉన్న దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలని దేవరకొండ బిజెపి నేతలు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌ను కోరారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావ్ లాలు నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లాలు నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రాలకు దూరంగా ఉన్న చిత్రియాల, చెరుకుపల్లి, పడమటిపల్లి లేదా ముదిగొండ, గోడుకొండ్ల(మాల్) గ్రామాపంచాయతీలను మండలాలుగా ఏర్పాటు చేసి కలిపితే దేవరకొండ డివిజన్ పరిధిలో 15 మండలాలు 1 మున్సిపాలిటీగా జిల్లా అవతరిస్తుందన్నారు. ఇప్పటికే దేవరకొండ అతిపెద్ద రెవెన్యూ డివిజన్‌గా ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంవల్లే దేవరకొండ అభివృద్ధికి నోచుకోలేదని ,జిల్లాగా ఏర్పాటు చేయడం వల్ల విద్య,వైద్యం ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వివరించారు. జిల్లా ఏర్పాటుకు మార్గ సుగమం చేయాలని ఎమ్మెల్యేను ఆయన కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాన్ని పరిశీలిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నక్క వెంకటేష్‌యాదవ్,వనం పుష్పలత, వస్కుల సుధాకర్,వనం జగదీశ్వర్, ఎర్ర వెంకటేశ్వర్లు, నేతళ్ల వెంకటేష్, పగిళ్ల సాగర్,పులిజాల ఆదిత్య, నాగిళ్ల ఆంజనేయులు, పోలగోని గణేష్ గౌడ్, పాక నగేష్, జహీర్, భూతరాజు భరత్, సోషల్ మీడియా కన్వీనర్ సోమిడి రాజు, అనిల్, చందు ,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

**హాలియా, (ప్రభాతవార్త, డిసెంబర్ 12ః**

బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన మహిళలు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి రాజారమేష్ యాదవ్, వార్డు మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# షేక్ సిద్దిఖ్‌ను అభినందించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ రూరల్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

అఖిల భారత సివిల్ సర్వీసెస్ క్రికెట్ టోర్నమెంట్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పాల్గొనే తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ క్రికెట్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్ సిద్దిఖ్‌ను మంగళవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అభినందించారు. ఈ నెల 13 నుండి 23 వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టుకు సిద్దిఖ్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతిరెడ్డిలు అభినందనలు తెలిపారు. సిద్దిఖ్ ప్రస్తుతం పాలకవీడు మండలం ఎల్లాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సిద్దిఖ్ ఎంపిక పట్ల జిల్లా యువజన క్రీడా అధికారి వెంకట్‌రెడ్డి, ముస్కు శ్రీనివాసరెడ్డి, సాధిక్, ఎంఈవో సలీం షరీఫ్, చత్రునాయక్, ఉపాధ్యాయ సంఘ నాయకులు కొణతం వెంకటరెడ్డి, కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, సభ్యులు దుర్గయ్య, చందా శ్రీనివాస్, తీగల నరేష్, నాయిని నాగేశ్వరరావు, సురేష్, జబ్బార్, ఖాజామియా, బుల్లయ్య, ఉస్మాన్, శ్రీను, శ్రీకాంత్, షఫీ, సురేష్, జహీర్, శ్రీనునాయక్, పాలకవీడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, మండల ఉపాధ్యాయులు, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# రైతుల భూముల్లో నుండి అనుమతులు లేకుండా 11 కెవి విద్యుత్ లైన్

కోదాడ రూరల్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్డులో పెట్రోల్ బంక్ వెనుక గల పొలాల నుండి కొత్తగా నిర్మిస్తున్న తేజ రైస్ ఇండస్ట్రీ వరకు రైతుల అనుమతులు లేకుండా వారి పొలాల నుండి 11 కెవి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నారని మంగళవారం రైతులు ఆందోళన చేశారు. రైతుల వ్యవసాయ పనులకు ఆటంకం మాత్రమే కాక ప్రమాదకరంగా మారే ఈ విద్యుత్ లైన్ ఏర్పాటును నిలిపివేయాలని గుడిబండ గ్రామ రైతులు విద్యుత్ అధికారులను అడ్డుకున్నారు. ఈ భూముల్లో రోడ్డు వెంట ఉన్న కొన్ని భూములు నాలా కన్వర్షన్ కూడా అనుమతులు పొందారని భవిష్యత్‌లో ఇండ్ల నిర్మాణాలు జరిగితే ఈ లైన్ అత్యంత ప్రమాదకరంగా మారుతుందని అధికారులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా లైన్ నిర్మాణ పనులను నిలిపివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు హనుమారెడ్డి, రవీందం రెడ్డి, చింత అనంతరామిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, వెంకటరామిరెడ్డి, కాంతమ్మ, ఉపేందర్, గున్నం మాధవి, స్వాతి, కమలమ్మ, ప్రభాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పూర్వీకుల జ్ఞాపకార్థంగా స్వాములకు అన్నదానం

మునగాల, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)


మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ సమీపంలో ఉన్న శ్రీహరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు గత 36 రోజులుగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొన సాగుతుంది. మంగళవారం మండల కేంద్రానికి చెందిన గాయం శ్రీనివాసరెడ్డి, శిల్ప దంపతుల కుమార్తెలు గాయం శ్రీలేఖ, శ్రీవల్లిలు తమ పూర్వీకులైన తాత, నాయనమ్మలు గాయం వెంకటరెడ్డి, కమలమ్మల జ్ఞాపకార్థంగా వారి మనువరాళ్లు, ఉప్పుల జానకిరెడ్డి, రజిత, గురుస్వామి సురేష్, పీఠం స్వాములు, అందె ఫణీంద్రల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గురుస్వామి తలకిమళ్ళ శ్రీనివాసచారి తెలిపారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతాల్లో మాల ధరించిన స్వాములు దాదాపు అందరికీ మండల కాలం పాటు నిర్వహించే నిర్వహించే దీక్ష పూర్తికావస్తున్నందున శబరిమల అయ్యప్ప దర్శనానికి పయనమవుతున్న తరుణంలో స్వాములు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాములందరికీ దర్శన సమయంలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా క్షేమ దర్శన భాగ్యం కలగాలని, తిరుగు ప్రయాణం లో ఇంటికి క్షేమంగా చేరుకోవడంలో అయ్యప్ప తోడునీడగా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆయా కుటుంబాల సభ్యులు, గురుస్వాములు వల్లోజు వెంకన్న, మామిడి గురునాధంగౌడ్, జిల్లా పెద్ద వీరస్వామి, పెంటకోట్ల సురేష్, పగిళ్ల రవి, అనిల్‌రెడ్డి, జల్లా రాంబాబు, మండవ శేషుగౌడ్, ఐతగాని సైదులుగౌడ్, బొబ్బిలి సంజీవరెడ్డి, సావిత్రి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# మహాశక్తి అమ్మవారి పీఠంకు ప్రత్యేక పూజలు

కోదాడ రూరల్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

పట్టణంలోని భవానినగర్‌లో ఎరగాని రామయ్య నివాసానికి మంగళవారం తూర్పు గోదావరి జిల్లా ముక్కమల మహాక్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీధర్ స్వామిజీ వచ్చారు. స్వామిజీని పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కమల మహాశక్తి పీఠం ద్వితీయ మహా కుంభాభిషేకం ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించు కార్యక్రమంలో భాగంగా విచ్చేసినట్లు రామయ్య తెలిపారు. వారి నివాసంలో అమ్మవారి మహాశక్తి పీఠంకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అమరబోయిన శ్రీనివాస్, ఎరగాని రామయ్య విజయలక్ష్మి, సామినేని ప్రమీల రమేష్, కాటేపల్లి నర్సింహారావు పవిత్ర, గాంధీ, కాజల్, గాంధీ, శశి, శ్రీధర్, జయ, భద్రారెడ్డి, అమరబోయిన సాయి, యోగేష్, ఒరుగంటి కిట్టు, ఆరే వీరేందర్, బండారు రాంబాబు, కూరపాటి వేణుగోపాల్, కృష్ణమరాజు, మొగిలి తిరుపతిరావు, బెత్త సైదులు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన ఫలితాలను సాధించాలి

నడిగూడెం, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పరిజ్ఞానాన్ని పరిశీలించారు. 10వ తరగతిలో మెరుగైన ఫలితాలను సాధించాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించే విషయమై తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని ఉపాధ్యా యులకు సూచించారు. ఉన్నతి, లక్ష్యం అమలు విషయమై తెలుసు కున్నారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఏజెన్సీలతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శిక్షణను ఉపయోగించుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)



మండలంలోని సిరిపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ ఇచ్చారు. భోజన వసతితో పాటు రోజు రూ. 300లు కార్మికులకు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లేబర్ కార్డు ఉన్న వారే శిక్షణకు అర్హులని ట్రైనర్ కరుణసాగర్ తెలిపారు. కార్మికులు భవన నిర్మాణాల్లో పాటించాల్సిన మెళకువలను శిక్షణలో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, అరుణ, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.


# చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

నడిగూడెం, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)

మండలంలోని వల్లాపురం గ్రామంలో నేడు సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించ నున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మొలుగూరి గోపి తెలిపారు. చిరుధాన్య ఉత్పత్తుల ప్రదర్శనను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిరుధాన్యాల సాగుతో కలిగే ప్రయోజనాలను తెలియజేయనున్నారు. రైతులు, మహిళలు అవగాహన సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యర్రవరం పిఎసిఎస్ కార్యవర్గ సమావేశం

కోదాడ రూరల్, డిసెంబర్ 12 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని యర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యవర్గ సమావేశం మంగళవారం సంఘ అధ్యక్షుడు నలజాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులైన యరబోలు నాగిరెడ్డి మృతి చెందినందున వారి స్థానంలో అన్నెం రవీందర్‌రెడ్డిని కోఆప్షన్ సభ్యులుగా జిల్లా సహకార అధికారి సర్క్యులర్ ప్రకారం సంఘ పాలక వర్గం సంఘ కార్యవర్గ సభ్యునిగా నిర్ణయిస్తూ తీర్మానించారు. కోఆప్షన్ సభ్యునిగా ఎన్నికైన రవీందర్‌రెడ్డిని సంఘం బైలానను సరించి ప్రమాణ స్వీకారం అధ్యక్షుడి సమక్షంలో చేయించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరోధిక సమ్మె



మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పట్టణంలోని బ్రాంచ్ పోస్టాఫీస్ ఎదుట మంగళవారం గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఎన్‌పిఓ సూర్యాపేట డివిజనల్ సెక్రటరీ దోమకొండ సుధాకర్ మాట్లాడుతూ న్యాయమైన తమ సమస్యల పరిష్కారం కోసం తపాలా ఉద్యోగుల యూనియన్ కేంద్రకమిటి పిలుపు మేరకు సమ్మె చేపట్టినట్లు తెలిపారు. బ్రాంచ్ అఫీసుల్లో 8గంటల పనిసౌకర్యం కల్పించాలని, పెన్షన్ అందజేయాలని కోరారు. సీనియారిటీ గల ఉద్యోగులకు సర్వీస్ ఇంక్రిమెంట్లు అందజేయాలని, గ్రూప్ ఇన్యూరెన్స్ 5లక్షలు, గ్రాడ్యుటి ఐదు లక్షలు పెంచాలన్నారు. జిడిఎస్ ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. టార్గెట్ల రూపంలో వత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, కరుణాకర్, బిక్షం, చెన్నయ్య, కరీం, వెంకటేశ్వర్లు, సాయి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జయవీర్‌కు ఘన సన్మానం



త్రిపురారం, 12డిసెంబర్, ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ నూతన శాసన సభ్యులుగా ఎన్నికైన కుందూరు జయవీర్‌రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించాయి. సాగర్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువారత మొదటిసారిగా మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు పార్టీ ప్రజా ప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎంపిపి అనుముల పాండమ్మ నివాసంలో జరిగిన పరిచయ, సన్మాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డితోపాటు వివిద గ్రామాలనుండి వచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఆయనను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ గత నెల 30న జరిగిన సాధారణ ఎన్నికల్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నన్ను అభిమానించి, ఆదరించి భారీ మెజార్టీ ఇచ్చారని, వారికి సదా రుణపడి ఉంటానన్నారు. కార్యకర్తలను కంటిరెప్పలా కాపాడుకోవడంతో పాటు మండల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోపగాని మాధవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, ఆలంపల్లి జానయ్య, నర్సి రెడ్డి, మైలారుశెట్టి సైదయ్య, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి నరేష్, పిబి శ్రీనివాస్, పద్మలతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### అధికారుల సన్మానం:

ఎమ్మెల్యే హోదాలో మొదటిసారి మండల కేంద్రానికి విచ్చేసిన కుందూరు జయవీం`రెడ్డిని ఎంపిడివో ఆర్. అలివేలు మంగమ్మ, మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్. శంకర్ తమ సిబ్బందితో కలిసి పూలమాలలు శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు.

## సీఎం సిపిఆర్ఓను సన్మానించిన మండల నాయకులు



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బొరెడ్డి అయోధ్య రెడ్డి ముఖ్యమంత్రి సీఈఆర్ఓగా నియమిండంతో ఆయనను తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్ సన్మానించారు.

## సాహు రాజ్యసభ సభ్యత్వం రద్దు చేయాలి



మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

వందలాది కోట్ల అవినీతికి పాల్పడిన కాంగ్రెస్ రాజ్యసభ సభ్యులు దీరజ్ సాహు సభ్యత్వం రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడ బస్టాండ్ ఎదుట సాహు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. పెద్ద నోట్ల రద్దుపై నీతులు పలికిన సాహు అక్రమంగా వందల కోట్ల నగదు కలిగి ఉండడంపై రాహుల్ సమాధానమివ్వాలన్నారు. కాంగ్రెస్ అవినీతి పాలనకు సాహులాంటి నాయకులు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి చిలుకూరి శ్యామ్, బంటు గిరి, చల్లభట్ల సీతారాంరెడ్డి, హన్మంతరెడ్డి, రామచంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి, రాజిరెడ్డి, వేణు, రమణ, భాషా, బిజెవైఎం భరత్, సైదులు, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

### కమలేష్‌చంద్ర కమిటి సిఫారస్‌లను అమలు చేయాలి




మునుగోడు డిసెంబర్ 12 ప్రభాతవార్త

గ్రామీణ తపాలా ఉద్యోగుల ఏఐజిడిఎస్‌యు, ఎన్‌యుజిడిఎస్ కేంద్ర సంఘం పిలుపుమేరకు మునుగోడు మండలపరిధిలోని తపాలా ఉద్యోగులు మంగళ వారం మండలకేంద్రంలోని తపాలా ఉద్యోగుల కార్యాలయం వద్ద పలు డిమాండ్లతో నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మనుపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కమలేష్‌చంద్ర కమిటి సిఫారస్‌లన్నింటిని కేంద్ర ప్రభుత ్వం అమలు చేయాలన్నారు. 8 గంటల పనితోపాటు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. రూ. 5లక్షల కవరేజ్ గ్రూప్ ఇన్సూ రెన్స్ మరియు రూ. 5లక్షల గ్రాడ్యుటి పెంచాలన్నారు. కమీషన్ పద్ధతి రద్దుచేసి జిడిఎస్‌లు చేసేప్రతి పని వర్క్‌లోడ్ చేయాలన్నారు. సర్వీస్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ ఆర్థిక ఉన్నతి కల్పించాలని, డిమాండ్ల సాధనతో కూడిన దేశవ్యాప్తంగా 3లక్షల మందితో సమ్మె నిర్వహిస్తున్నామని, డిమాండ్లు నెరవేర్చేదాకా సమ్మె విరమించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్య క్రమంలో తపాలా ఉద్యోగులు యాదగిరిస్వామి, దుర్గాభవాని, యూసుఫ్, అరుణ, గణేష్, యాదయ్య, నగేష్, దివ్య, అనిత, లావణ్య, సింధు, లహరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### డిడబ్ల్యూఓ కె. వి. కృష్ణవేణి

మునుగోడు డిసెంబర్ 12 ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో మహిళలు వారి రక్షణకై ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిడబ్ల్యూఓ కె. వి. కృష్ణవేణి అన్నారు. మంగళవారం మండలకేం ద్రంలో జరిగిన అంగన్వాడిల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మిషన్ వాత్స ల్య, మిషన్ శక్తి, బాల్యవివాహాలు, గృహహింస చట్టాలు, లింగ నిష్పత్తి తదితర అంశాలపై అంగన్వాడి టీచర్లకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో కవిత, ఏసిడిపివో వెంకటమ్మ, సూపర్‌వైజర్ సరస్వతి, రోజా, సుజాత, రంగమ్మ, పారిజాత, శివేష, అంగన్వాడి టీచర్లు, మహిళ శక్తి కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## మా సర్వీస్ క్రమబద్ధీకరించి మమ్ముల్ని అదుకోండి



మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వైద్యారోగ్య రంగంలో విశేష సేవలందిస్తున్న మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, మా సర్వీసుల్ని క్రమబద్ధీకరించి మమ్మల్ని అదుకోవాలని సెకండ్ ఏఎన్ఎంలు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)కు విన్నవించారు. ఈ మేరకు మంగళవారం సంఘం నాయకురాలు సరిత, నిర్మల, జ్యోతి, వనజాతలు అయనకు వినతిపత్రాన్ని అందజేశారు. 2006లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వైద్య అరోగ్యశాఖలో జనాభా ప్రాతిపదికన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకంలో భాగంగా ఒప్పంద ప్రాతిపదికన నియమితులైన తమను గత బిఅర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా వెట్టిచాకిరీ చేయించుకొని శ్రమదోపిడి చేసిందన్నారు. ఇప్పటికైనా తమ సేవలు గుర్తించి తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలన్నారు.

## నేడు అల్లం కిరణ్‌కుమార్ వర్ధంతి సభ

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అల్లం కిరణ్‌కుమార్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మంగళవారం పట్టణంలోని లోటస్ స్కూల్‌ల్లో నిర్వహించినట్లు వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 13న మధ్యాహ్నం ఒంటిగంట నుండి 4గంటల వరకు లోటస్ హైస్కూల్ హనుమాన్‌పేట ఫ్లైఓవర్ దగ్గర పాఠశాలలో వర్ధంతి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ముఖ్యఅతిథులుగా అల్లం రాజయ్య, అల్లం నారాయణ, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, విద్యావంతులవేదిక అంబటి నాగయ్య, విద్యావంతులు, మేధావులు హాజరవుతారన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం, వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు అందరూ తప్పకుండా హాజరుకావాలన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామినిత్యకళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణఅధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యు లు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# నిరవధిక సమ్మెలోకి తపాలా ఉద్యోగులు



**మూతపడ్డ గ్రామీణ తపాలా కార్యాలయాలు**

**పెన్‌పహాడ్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** 8 గంటల పని విధానాన్ని అమలు చేసి పెన్షన్‌తో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగులు మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు కాగా తపాలా ఉద్యోగుల సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లోని తపాల కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రజలకు అందించాల్సిన లావాదేవీలు పూర్తిగా స్తంబించిపోయాయి. కాగా ఏఐ జిడిఎస్ ఎన్‌యుజిడిఎస్‌ల యూనియన్ జిడిఎస్‌పిజెసిపి ఆధ్వర్యంలో సూర్యాపేటలోని పోస్టల్ సూపరిటెంట్ కార్యాలయం ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా జిడిఎస్‌పిజెసిపి సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి నాగరాజు మాట్లాడుతూ సీనియర్ జిడిఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు అందించి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాడ్యుటీ 5 లక్షలకు పెంచాలన్నారు. పెయిడ్ లెవ్వులను 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కమలేష్ చంద్ర సిఫారసు చేసిన బంచింగ్ విధానం జిడిఎస్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు ఇవే కాకుండా మరికొన్ని డిమాండ్ల సాధనకై నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఆగస్టు 10న డివిజన్ లెవెల్, సెప్టెంబర్ 12న సర్కిల్ లెవెల్ ధర్నాలు ఆందోళనలు చేసి అక్టోబర్ 4న ఒకరోజు సమ్మె నిర్వహించినప్పటికి ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమ్మెలో సంఘం నాయకులు ఓ లింగయ్య, సిహెచ్ పుల్లయ్య, సత్యం, శ్రీకాంత్, సందీప్, దివ్య, అఖిల, నౌషిన్, మేరి, ఎల్లయ్య, గోవింద్, శ్రీనివాస్‌నాయక్, కాంతారావు, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఆలేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత పై 50000 వేలు అత్యధిక మెజార్టి గెలుపొందిన సందర్భంగా ఇటీవల ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయడంతో బహదూర్ పేట కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజున అన్నదాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై ప్రారంభోత్సవం చేశారు. అనంతరం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, వట్టిపల్లి సిద్దిరాజు, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుళ్ల నర్సింహులు, సిద్దులు, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, రాములు, లక్ష్మణ్, కుమార్, పర్షి వినయ్, మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, కుల్ల శేఖర్, వెంకటేష్, సాయిలు, బర్మా మల్లయ్య, గజరాజు ప్రకాష్, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పీ

**పెన్‌పహాడ్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను సూర్యాపేట డిఎస్‌పి నాగభూషణం మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి కేసు నమోదులు వాటి పరిష్కారం పై ఆరా తీశారు. ప్రతి ప్రజలతో పోలీస్ ఫ్రెండ్లీగా ఉండాలని ఫిర్యాదులకు జవాబు దారుతనంగా వ్యవహరించాలని ఫిర్యాదారులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసు వివరాలను తెలుసుకున్నారు. వాన దారులకు తగిన సూచనలు సలహాలు అందించాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఐ.యన్, వెంకన్నగౌడ్, ఏఎస్‌ఐలు వెంకటరత్నం, శ్రీరాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్‌లో విద్యార్థులు రాణించాలి



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

అథ్లెటిక్స్‌లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో రాణించాలని, రానున్న భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగాలు కూడా పొందే అవకాశముందని స్పోర్ట్స్ సెక్రటరి డా॥జి.ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంజియులో అథ్లెటిక్స్ పోటలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు అభినందనలు తెలిపి వారి విజయాన్ని కాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీల ఫలితాలను నేడు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరి డా॥రమావత్ మురళి, పిడిలు కదారి వెంకటేశ్, పాండు తదితర అధ్యాపకులు , క్రీడాకారులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి భాష తల్లి బొడ్డుపల్లి లక్ష్మమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి వెంట గ్రామస్థులు ఉన్నారు.

## ఆరోగ్య మహిళా కేంద్రం ఆకస్మిక తనిఖీ: డిఎంహెచ్‌ఓ



**నూతనకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని డిఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇచ్చిన మహిళా పేషెంట్ల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారి పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చేస్తున్న వైద్య సేవా విధివిధానాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి చూసి వైద్య సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని కీసర ఆశ్రిత, పిహెచ్ఎన్ తారమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మైనార్టీసెల్ అధ్యక్షులు చాంద్‌మియా

**గరిడేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన జిల్లామైనార్టీ సెల్ నాయకులు షేక్ చాంద్‌మియా మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కీలకమైన మంత్రి పదవి లభించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి పదవి లేకుండా కేవలం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డాడని, ఇప్పుడు కీలకమైన శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టటంతో ఈప్రాంత అభివృద్ధికి అవకాశం లభించదన్నారు. కోదాడుతో పాటు హుజూర్‌న గర్‌లో పోటి చేసిన ప్రతిసారి విజయం సాధించడం ఆయనకే దక్కిందన్నారు. నిజాయతీకి,క్రమశిక్షణకు మారుపేరయిన ఉత్తమ్ లాంటి నాయకుడు ఈప్రాంత ప్రజలకు దక్కడం ఎంతో అదృష్టమన్నారు. కాంగ్రెస్‌పార్టీ నుంచి విజ యం సాధించి రాష్ట్రానికి మంత్రి కావటం అటు రా ష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గం అభివృద్ధి జరగటం ఖాయమన్నారు. ఆఅభివృద్ధిలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలందరు భాగస్వామ్యులయ్యే అదృష్టం కలిగిందన్నారు.



## మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తీగల గిరిధర్‌రెడ్డి

**నూతనకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి, నల్గొండ నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ని మండల కేంద్రానికి చెందిన శ్రీ ఆంజనేయ ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిదర్‌రెడ్డి మంగళవారం మంత్రి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలందరికీ లబ్ది చేకూరేలా చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు.

# అయ్యప్ప దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం

నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొంద మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం 27వ మహా అన్నదాన కార్యక్రమంలో దాతలుగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలను ధరించిన బాస మొగిలి లక్ష్మి, జిడికల్లు నవత ఆటోమొబైల్స్ నర్సంపేట మదనపల్లి సతయనారాయణ రమాదేవి అరవింద్ రైస్ మిల్లు సూచన ప్రసాద్ రమాదేవి కాజా ప్రదీప్ శ్వేత జస్వంత్ జైష్ణవి అమెరికా వాస్తవ్యులు గర్భగుడిలో స్వామివారికి అర్చకులు దాతల నామ గోత్రంతో పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యాన్ని మాలదార స్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, వంగేటి గోవర్ధన్ గుప్తా, ఇరుకుల్ల వీరలింగం, దొడ్డ వేణు, గురుస్వాములు సంజీవరావు, అర్చకులు దేవిశ్ మిశ్ర, నిరాకర సాహు, ఆలయ కమిటీ సభ్యులు, వంటశాల బృందం, గుమస్తాలు, దాతల బంధుమిత్రులు పలు గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సు




చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోజున కళాశాల ఆవరణంలో ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రపంచంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన టెక్నాలజీని పెంపొందించుకుంటు ఎంచుకున్న రంగాల్లో రాణించాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి తెలిపి ఐడియా ల్యాబ్‌లో వివిధ పరికరాలు వాటి ఉపయోగాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. క్రమశిక్షణతో కూడిన ప్రతిభను కనబర్చితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, చదువుకు పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడా రంగంలో కూడా రాణించాలని, కళాశాల స్థాయిలోనే సాంకేతిక మెళుకువలను నేర్చుకోవాలని, సర్టిఫికేషన్ ప్రోగ్రాం చెయ్యడం ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కళాశాల యాజమాన్యం శ్రీ శంకర్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకొని ఎంచుకున్న రంగాల్లో రాణించాలని విద్యార్థులకు మోటివేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజానాకి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ విభాగ అధిపతులు డా.పి.శ్రీనివాసరావు, హమీద్‌పాషా, డి.రజినికుమార్, జవహర్, సందాని, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపక బృందం, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూళన గురించి అవగాహన సదస్సు

నెక్కొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని సూరిపల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాల్యవివాహాల నిర్మూలన గురించి బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.పరమేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలన కొరకు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు శక్తి వంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అక్రమ రవాణా గురించి విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ అక్రమ రవాణాకు ముఖ్యంగా ఆడపిల్లలు, మహిళలే ఎక్కువగా గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ఆకర్షణీయమైన మాయమాటల వలలో పడకుండా, వారు చూపే ప్రలోభాలకు గురి కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎవ్వరి మీద నైనా ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100 టోల్‌ఫ్రీ నెంబర్స్‌కి కాల్ చేసి సహాయం తీసుకొని రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పరమేశ్వర్, సీనియర్ ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది రవీందర్, రమేష్, నర్సింగరావు, శాంతిపతి, పీఈటీ రాంబాబు, అంగన్వాడీ టీచర్ నిర్మల, బాలబాలికలు పాల్గొన్నారు.



## దివ్యాంగులకూ ఉచిత ప్రయాణం కల్పించాలి



నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఇటీవల కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు దివ్యాంగులకు సైతం వర్తింప చేయాలని ఆయన కోరారు. ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం నెరవేర్చిన ప్రభుత్వం దివ్యాంగులకు సైతం ఈ అవకాశాన్ని కల్పించాలన్నారు. దివ్యాంగులు అన్ని వర్గాల కంటే వెనుకబడి ఉన్నామని ఇది గమనించి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

దుగ్గొండి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని చాపల బండ గ్రామానికి చెందిన యాదగిరి రాజ్‌కుమార్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతిచెందారు. మృతుడి కుటుంబానికి పిఆర్ టియు మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి సుధాకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మందపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి, నాయిబ్రాహ్మణులు శ్రీరాముల రమేష్, యాదగిరి లక్ష్మీనారాయణ, యాదగిరి రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని మర్యాదపూర్వకంగా కలిసిన నర్సంపేట కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, డిసెంబర్ 12,ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు జనహృతయ నేత దొంతి మాధవరెడ్డి నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా మంగళవారం హన్మకొండలోని వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించిన నర్సంపేట టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట కాంగ్రెస్ కార్యదర్శి చిప్పనాగ, బిట్ల మనోహర్, అప్పల శ్రీకాంత్, చెన్నబోయిన సాయి, శ్రవణ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీకదీపం వేడుకలు

నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కార్తీకదీపం వేడుకలు ఘనంగా జరిగాయి.కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కృత్రిమ కోనేరు ఏర్పాటు చేసి అందులో కార్తీకదీపం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం దేవాలయ అర్చకులు శ్రీనివాస శర్మ ప్రసాద వితరణ చేశారు.కోనేరులో మహిళలు దీపం ప్రమిదలతో చేసిన జ్యోతులను వదిలి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులే కాక వివిధ గ్రామాల, వివిధ మండలాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నల్లబెల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కోయల కొర్నెల్ తండ్రి కొమురయ్యతో పాటు మండలంలోని వేదనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పెండ్లి సదయ్య తల్లి లక్ష్మి మృతిచెందగా ఈ ఇరువురి మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ పరామర్శించడంతో పాటు మృతదేహాలపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎడాకుల సంపత్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ బత్తిని మహేష్, మాజీ ఎంపిటిసి జిల్లా మునేందర్, మాజీ సర్పంచ్ ఎరుకలి రవీందర్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## వీఆర్ఏలకు ఎంప్లాయ్ ఐడికార్డులు ఇవ్వాలి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించి నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎంప్లాయ్ ఐడికార్డులు ఇవ్వలేదని దీనివలన వీఆర్ఏ ఉద్యోగు లకు అన్యాయం జరుగుతుందని వెంటనే ఐడికార్డులు ఇవ్వాలని వీఆర్ఏ హక్కుల సాధన రాష్ట్ర కో చైర్మన్ లక్ష్మళ్ల నర్సింహమౌర్య కోరారు. మంగళవారం పూర్వ వీఆర్ఏల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ఎంప్లాయ్ ఐడికార్డులు లేకపోవడం వలన వివిధ శాఖల్లో ఉద్యోగులుగా చేరినా పూర్వ వీఆర్ఏలకు 5నెలలుగా జీతాలు లేక ఇబ ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీఆర్ఏలకు ఐడికార్డులు ఇచ్చి నెల నెల వేతనాలు ఇచే ్చ విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం హుజూర్‌నగర్ రెవిన్యూ డివి జన్ పరిధిలోని న్యూ రెవిన్యూ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఎన్నుకున్నారు. హుజూర్‌నగర్ డివిజన్ కమిటి అధ్యక్షుడిగా చింతమళ్ల కోటయ ్య, ప్రధాన కార్యదర్శిగా మాలోతు నాగునాయక్, ఉపాధ్యక్షులుగా జానిమియా, కోశాధికారిగా పెరుమళ్ల పిచ్చమ్మ, సహాయ కార్యదర్శిగా బి.వీరబాబు, కార్యవర్గసభ్యులుగా ఎం.రాజు, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, పి.రాంబాబు, బి.ఝాన్సీ, డి.విజయలక్ష్మి,ఇందిర తదితరులు ఎన్నుకున్నారు.



## అన్ని దానాల్లో కన్నా అన్నదానం మహామిన్న

### వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి



**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

అన్ని దానాల్లో కన్నా అన్నదానం మహామిన్నని వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి అన్నారు. కార్తీకమాసం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అమావాస్య మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ నేరేడుచర్ల వాసవి మరియువనితాక్లబ్‌లు 2023 సంవత్సరానికిగాను గత 12నెలలుగా విశేషంగా అద్భుతమైన సేవాకార్య క్రమాలు నిర్వహించి సమాజ అభివృద్ధికి దోహదపడ్డారని కొనియాడారు. జోనల్, రీజినల్ స్థాయిల్లో అనేక అవార్డులు దక్కించుకున్నారు. రాబోయే జనవరిమాసంలో నూతన కా ర్యవర్గాల ఎంపిక చేపట్టి మరిన్ని కార్యక్రమాలకు నాంది పలుకుతామన్నారు. కీ.శే.పొలిశెట్టి సోమయ్య భార్య నాగమ్మ,లక్ష్మమ్మల జా ్ఞపకార్థంవారి కుమారు డు పొలిశెట్టి వెంకటేశ్వర్లు(పివిటి)భార్య రేణుక,కీ.శే.కొత్తా ఆదినారాయణ అనసూర్యమ్మ జ్ఞాపకార్థంవారి కుమారులు వాసవిక్లబ్ ప్రెసిడెంట్ కొత్తా లక్ష్మణ్, గుండా సత్యనారాయణపద్మావతి దంపతుల ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్‌ల అధ ్యక్షులు కొత్తా లక్ష్మణ్,వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు,డిస్ట్రిక్ట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు,మాజీ జోన్ చైర్మన్ గెల్లి మహాలక్ష్మి,కందిబండ శ్రీనివాస్,మాజీ అధ్య క్షులు ఊట్కూరి నటరాజ్,మాజీ ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ,మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య,చందా కిషన్,జి.వెంకటేశ్వర్లు,గరిణె ప్రసాద్, జూలూరి అశోక్,తడకమళ్ల పరమేశం తదితరులు పాల్గొన్నారు.

## తీర్మానం లేని బిల్లులను ఆమోదించడం కుదరదు

### జడ్‌పిటిసి సైదిరెడ్డి ఆరోపణల్లో అర్థం లేదు

### ఎంపిపి గూడెపు శ్రీనివాస్

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మండల పరిషత్ పాలకవర్గం తీర్మానం లేకుండా ఎలాంటి బిల్లులను ఆమోదించడం కుదరదని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ జడ్‌పిటిసి సైదిరెడ్డి కొంతమంది బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలు తనపై చేసిన ఆరోపణలు అర్థం లేనివని అన్నారు. సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్‌పిటిసి కొంతమంది ఎంపిటిసిలను మాట్లాడే అవకాశం లేకుండా సమావేశం ముగించారని చేసిన ఆరోపణలపై ఆయన మాట్లాడుతూ సభలో హాజరైన అధికారులకు,అందరు ప్రజాప్రతినిధులకు ముందే మాట్లాడే అవకాశం ఇచ్చామని తెలిపారు. ముఖ్యంగా వివిధ శాఖల అధికారులు వారి నివేదికలను చదివి వినిపించడం జరిగిందని ఈ విషయంలో సంబంధిత ప్రజాప్రతినిధు లు కూడా మాట్లాడారనే విషయం అందరికీ తెలుసన్నారు. సభ మర్యాదలు పాటించకుండా జడ్‌పిటిసి అప్రజా స్వామికంగా దౌర ్జన ్యంగా ప్రవర్తించిన తీరు బాగాలేదన్నారు. ఈ విషయంలో సర్వసభ్య సమావేశం నియమాలు పాటించకుండా సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ సైతం వ్యవహరించారని తెలిపారు. సభకు హాజరైన ప్రజా ప్రతినిధుల సంతకాలు సైతం మినిట్ బుక్‌లో నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారని తెలిపారు. తనపై వస్తున్న ఆరోపణలపై ఎలాంటి చర్చకైనా మీడియా సమక్షంలో చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తీరా ్మనం లేకుండా బిల్లులు ఎలా ఆమోదిస్తారో తెలపాలని జడ్‌పిటి సిని,సంబంధిత ఎంపిటిసిలను ఆయన ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సాధ్యం కాదని చెప్పడంతో తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడేదిలేదన్నారు.



## ఉత్తమ్ విజయంలో యూత్ కాంగ్రెస్ పాత్ర




**గరిడేపల్లి,డిసెంబర్ 12 ప్రభాతవార్త**

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విజయంలో మండలంలోని యూత్ కాంగ్రెస్‌ది పాత్ర మరువలేనిదని ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉత్తమ్ గెలుపు సందర్భంగా మంగళవారం మండల యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉత్తమ్‌కు మండలంలో అధిక మెజార్టీ వచ్చిందని ఇంత మెజార్టీ సాధించటంలో యూత్ కాంగ్రెస్ కృషి కీలకమైందన్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మండలంలోని యూత్ కాంగ్రెస్ నాయకులను,కార్యకర్తలను సమన్వయం చేస్తు ఎన్నికలలో చురుకైన పాత్ర వహించిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈసంరద్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి మండలంలో భారీ మెజార్టీ అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్య క్రమాల్లో తనతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అందించిన సహకారం మరువలేనిదన్నారు.

ఉత్తమ్‌కి మంత్రిపదవి లభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో హుజుర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, మండల వర్కింగ్ అధ్యక్షులు మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాంజిగౌడ్, టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కటకం రమేష్, మాజి జడ్‌పిటి సిలు బచ్చలకూరి మట్టయ్య, పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసిలు సందీప్,పరమేష్,కోటిరెడ్డి,లింగారెడ్డి, నాగరా జు, బానోతు వెంకటేశ్వర్లు, జయరాంనాయక్, మల్లారెడ్డి, ప్రసాద్, పులి బాలకృష్ణ, బత్తిని రాంబాబు, మచ్చ హు స్సేన్, చిరంజీవి, బుజ్జిబాబు, ఎడవెల్లి బాలు, మాతంగి గోపి, రవి,నరేష్, వెంకటేశ్వర్లు, సాయి, వీరబాబు, నాగరాజు, మహేష్, సతీష్, మనోజ్, గిరి, శేఖర్,రవితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మురికి కాలువను శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది..

### వార్తకు స్పందన



**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

వార్త దినపత్రికలో మంగళవారం పిచ్చిమొక్కలతో మూసుకుపోయిన మురికి కాలువ అనే వార్తను ప్రచురించగా స ్పందించిన మున్సిపల్ సిబ్బంది కాలువ పై ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు. మున్సిపాల్టీపరిధిలోని 15వ వార్డులో ఉన్న మురికికాలువ పిచ్చిమొక్కలతో మూసుకుపోయి పరిశుభ్రం చేయకపోవడంతో దుర్వాసనతో కూడి పాములు,తేళ్లు వస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని వార్త ప్రచురించడంతో స ్పందించిన మున్సిపల్ సిబ్బంది వెంటనే కాలువపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు.

## శ్రీపంచముఖ ఆంజనేయస్వామి సన్నిధిన కార్తీక దీపోత్సవం

**మేళ్ళచెరువు డిసెంబర్ 12 ప్రభాతవార్త**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వం, తమలపాకులతో అర్చ నలు, అభిషేకములు, హనుమాచాలీసా పారాయణములు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో కార్తీక ఆకాశదీపోత ్సవములు, దామోదరఅర్చనలు, అభిషేకములు, దీపారాధనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రా జకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్ర శర్మ, సుధాకరశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులునల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరివాసుదేవాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మెయిల్ ఓవర్‌సీల్ కోటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం హుజూర్‌నగర్ పోస్టాఫీస్ ఎదుట డిమాండ్ల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులకు మద్యాహ్నం భోజన విరామసమయంలో మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ తపాలా ఉద్యోగులకు 8గంటల పని విధానం,పెన్షన్ ప్రయోజనాలు అమలు చేయాలని కోరారు. పెయిడ్‌లీవ్స్‌ను 180రోజుల వరకు దాచుకొని నగదుగామార్చుకునే సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జీడిఎస్ ఉద్యోగులను టార్గెట్లు విధిస్తూ చేస్తున్న ఒత్తిళ్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. కమలేష్‌చంద్ర కమిటి సిఫారస్‌లను అమలుచేయాలని,కమీషన్ పద్ధతి రద్దు చేసి జీడిఎస్‌ల ప్రతి పనిని వర్క్‌లోడ్‌లోకి తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల డిమాండ్లను నెరవేరే ్చంత వరకు సమ్మె కొనసాగుతుందని సమ్మెలో పాల్గొన్న సిబ ్బంది ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మగత,గోపి,అజిత,లక్ష్మితిరుపతమ్మ,రాము,గీతా ంజలి, వెంకటేశ్వర్లు, శ్యాం.వెంకటనారాయణ, అభినవ్, మహేష్, రాజు, మహేందర్, నాగు,



## ఇసుక అక్రమ రవాణాను ఆపేదెవరు..?



**శాలిగౌరారం 12 ప్రభాతవార్త**

శాలిగౌరారం మండలం మీదుగా ప్రవేశిస్తూ వెళ్తున్న మూసి నదిలో ఇసుక నిల్వలు ఏర్పడతాయి. ప్రకృతిలో సహజసిద్ధమైన వనరులైన ఇసుక నిల్వలను ప్రధానంగా మండలంలోని వంగమర్తి, మనిమద్దె, ఇటుకలపహాడ్ గ్రామాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుకను తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో రైతులకు సాగునీటి కష్టాలు ఏర్పడుతున్నాయి. అదేవిధంగా వంగమర్తి, మనిమద్దె, ఇటుకలపహాడ్ గ్రామాలలో నుంచి ట్రాక్టర్లు ఊరి మధ్యలో నుంచి వెళ్లడం వల్ల రహదారులు గుంతలమయంగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ట్రాక్టర్ల రాకపోకల వలన ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సహజ సిద్ధమైన వనరులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సమస్యలు పరిష్కరించడంపై దృష్టి : కొండ సైదులు

**గరిడేపల్లి,డిసెంబర్ 12, ప్రభాతవార్త**




మండలం లోని విలేకరుల స్ వ ం స్ య ల న ం పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎల్లావుల వెంకటేశ్‌లు తెలిపారు. నూతన కమిటి ఎన్నికైన అనంతరం మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా గరిడేపల్లి ప్రెస్‌క్లబ్ పనిచే స్తుందని, నాలుగు సంవత్సరాలుగా క్లబ్ అధ్యక్షులుగా తనని ఎంపిక చేయడం పట్ల ఆయన మండల విలేకరుల కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి పాటుపడటమే కాకుండ మండలంలో పనిచేస్తున్న విలేకరులందరి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు.మండలంలో ఎంతోకాలంగా పనిచేస్తున్న వి లేకరులకు నేటికి ఇండ్లస్థలాలు కెటాయించలేదని, రాష్ట్రంలో వచ్చిన కాంగ్రెస్ పాలనలోనైనా విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవి లభించడం ఈప్రాంత ప్రజలతో పా టు విలేకరలకు కూడా ఎంతో అదృష్టమని తెలిపారు.త్వరలోనే మండల విలేకరుల సమస్యలను మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లి విలేకరుల విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అనేక మండలాల్లో విలేకరులకు అందించే స్థల సేకరణ కష్టమవుతుందని, స్థల సేకరణ సాధ్యంకాని పక్షంలో నియోజక వర్గ కేంద్రమైన హుజుర్‌నగర్‌లో విలేకరులందరికి ఇండ్ల స్థలాలు అందించాలని, ఈవిషయాన్ని మంత్రి దృష్టికి కూడ తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల సీనియర్ విలేకరులు మేకపోతుల వెంకటేశ్వర్లుగౌడ్, తాటికొండ లక్షణ్,నట్టె కోటేశ్వరరావు, ముచ్చర్ల గోపాలకృష్ణ,ప్రధాని వీరయ్య,కొలిపాక జగదీష్,ఎల్లావుల వెంకటేశ్,రావుల వెంకన్న,కడారి వెంకటేశ్వరు, వల్లపుదాసు జోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన గంధమల్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మంగళవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, గ్రామ ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కుట్ల ఇస్తారి, జూపల్లి నగేష్, కిరణ్ గౌడ్, కుమార్ రెడ్డి వంశీ కుమార్, సాగర్ల బిక్షపతి, కడేరు కనకయ్య, కలకుంట్ల బిక్షపతి, పాపరాజు, కుంభం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ మంత్రి సీతక్కను కలిసిన ఉద్యమకారులు



**శాలిగౌరారం 12 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు వేముల అందీప్, వేముల గోపినాథ్‌తో పాటు పలువురు మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గ్రామాలను అభివృద్ధి చేయడంలో మంత్రి సీతక్క కీలకంగా వ్యవహరించనున్నారని తెలిపారు. సీతక్క నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శాలిగౌరారం ప్రాజెక్టు నుండి నీటి విడుదల



**శాలిగౌరారం 12 ప్రభాతవార్త**

యాసంగి సీజన్‌కు గాను శాలిగౌరారం ప్రాజెక్టు కుడి ఎడమ ప్రధాన కాలువల ద్వారా ఏఈ రాములు మంగళవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో ప్రస్తుతం 11 అడుగుల మేర నీరు ఉన్నందున పొదుపుగా వాడుకోవాలని పంట కాలువలను రైతులే శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రతినిధులు చామల వెంకటరమణారెడ్డి, చాడ సురేష్‌రెడ్డి, చామల మహేందర్‌రెడ్డి, గోదల వెంకటరెడ్డి, నిమ్మల వీరస్వామి, తోట్ల పుల్లయ్య, చిత్తలూరి జీడికల్లు, పడాల సైదులు, పడాల వెంకన్న, వడ్లకొండ సైదులు, చింతకాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని ఏఈ రాములుపై చర్యలు తీసుకోవాలి

**శాలిగౌరారం 12 ప్రభాతవార్త**

ప్రాజెక్టు నీటి విడుదల విషయంలో ప్రోటోకాల్ పాటించని నీటి పారుదల ఏఈ రాములుపై చర్యలు తీసుకోవాలని శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత, ఎంపిటిసి జోగు సైదమ్మ కోరారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రాజెక్టు నీటిని విడుదల చేస్తున్నట్లు తమకు సమాచారం ఇవ్వలేదని అప్పటికప్పుడు నీటిని విడుదల చేయడంలో అంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. స్థానిక ప్రజా ప్రతినిధులను విచారించకుండా నీటి విడుదలకు తమను ఆహ్వానించని ఏఈ రాములుపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## పార్టీ నిర్ణయం మేరకు కట్టుబడి ఉండాలి

**కొండమల్లేపల్లి 12 ప్రభాతవార్త**



కొండమల్లేపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నట్లు ఎవరికి వారే వ్యక్తిగతంగా ప్రకటనలు ఇవ్వడం సరికాదని కొలుముంతలపహాడ్ సర్పంచ్ రమావత్ రవినాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలని తెలిపారు. లేని ఎడల సదరు వ్యక్తులపై ఎమ్మెల్యే నియోజకవర్గ నాయకులకు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.




## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి



**నాగారం 12 ప్రభాతవార్త**

విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఫణిగిరి గ్రామానికి చెందిన రైతు బాలే వెంకన్న తన వ్యవసాయ బావి వద్ద ఎద్దులను మేపుతుండగా రక్షణ కంచ లేని ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు కిందికి ఉండి ఎద్దుకు తగలడంతో విద్యుత్ ఘాతంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ సుమారు లక్ష ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. కాడెద్దు కళ్ల ముందే చనిపోవడంతో రైతు కన్నీరుమున్నీరుగా విలపించాడు.

## యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా



**నాగారం 12 ప్రభాతవార్త**

నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి ఇసుక సూరులు యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారికి మండలంలో ఎదురు లేకుండా పోయింది. రెవెన్యూ అధికారులు పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో యధేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ముఖ్యంగా పోలీస్ సిబ్బందికి చెందిన ట్రాక్టర్లే ఇసుక రవాణాకు పాల్పడడం గమనార్హం. ఇకనైనా రెవెన్యూ అధికారులు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఇసుక అక్రమ రవా ణాకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్ని దానముల కన్నా అన్నదానము మిన్న , అన్నదానంతోనే పితృదేవతలు సంతోషిస్తారని వారి ఆత్మకు శాంతి కలుగుతుందనే నమ్మకంతోనే నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని స్వయంభువుగా వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం ప్రాంగణంలో స్వామి వారి ఆశీస్సులతో మాత అన్నపూర్ణేశ్వరి అనుగ్రహంతో ప్రతి అమావాస్య రోజున జరిగే మహా అన్నప్రసాదం కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమావాస్య సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు.మహా అన్నప్రసాదం అనంతమైన ఫలితాన్ని ఇస్తుందని మహాఅన్నప్రసాద కార్య నిర్వాహకులు గడగోజు సత్యం ఫౌండేషన్ సభ్యులు మరియు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.



# రేవూరిని కలిసి అభినందనలు తెలిపిన సిపిఐ నాయకులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని సిపిఐ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. హనుమకొండలోని రేవూరి ప్రకాష్‌రెడ్డి స్వగృహంలో మంగళవారం హనుమకొండ వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శులతో పాటు పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించి, బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ వరంగల్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్‌మియా, తోట బిక్షపతి, నాయకులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, గుండె భద్రి, కొట్టెపాక రవి, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, సిలువేరు విజయ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**-పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి**


రాయపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చక్రుతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుగులోతు యాకయ్య ఇటీవల కాలు విరిగి చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఈదులకంటి రవీందర్ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఎనగందుల మురళి, బొమ్మనేని రవీందర్‌రెడ్డి, పెండ్లి మహేందర్‌రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, మాందాటి సుదర్శన్‌రెడిన, ఉల్లెంగుల నర్సయ్య, గబ్బెట బాబు, ఇల్లందుల భగవాన్, ఎల్లారెడ్డి, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మిక వర్గాన్ని ఓటు అడిగే హక్కు టిబిజికెఎస్‌కు మాత్రమే ఉంది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మిక వర్గాన్ని ఓటు అడిగే హక్కు టిబిజికెఎస్‌కు మాత్రమే ఉందని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం షావెల్, డ్రిల్ సెక్షన్‌లో ఫిట్ సెక్రటరీ అటుకుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టిబిజికెఎస్ సింగరేణి కార్మిక వర్గానికి ఎన్నో హక్కులను సాధించిందని, ఒక్క ఆందోళన కార్యక్రమం నిర్వహించకుండా 60కి పైగా హక్కులను తీసుకువచ్చిన ఘనత టిబిజికెఎస్‌కు మాత్రమే ఉందని అన్నారు. కారుణ్య నియామకాలు, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 19వేల పైచిలుకు ఉద్యోగాలు సింగరేణిలో ఇచ్చామని, 190 నిండిన బదిలీ వర్కర్లను సంవత్సరంలోపే పర్మినెంట్ చేయించిన చరిత్ర టిబిజికెఎస్‌దని అన్నారు. కార్మిక వర్గానికి ఎన్నో హక్కులను సాధించిన టిబిజికెఎస్‌ను కార్మికులు మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, చ చంద్రమౌళి, దాసరి శ్రీనివాస్, రాజమౌళి, నర్సింహులు, కొప్పుల శ్రీనాథ్, ననువాల రాకేష్‌కుమార్, బొడ్డు రమేష్, ప్రవీణ్, ఉదయ్, కోట శ్రీనివాస్, మంత్రి రవీందర్, సదయ్య, ఆకుల కిషోర్, ఈర్ల రాజశేఖర్, కందుల కుమారస్వామి, లింగారెడ్డి, తోట కొమురయ్య, మల్లికార్జున్, రామ్‌కుమార్, రాజేశం, శ్రీనివాస్, గెల్లు సదయ్య, రాములు తదితరులున్నారు.

# సింగరేణిలో ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**- ఐఎన్‌టియుసి నాయకులు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

7వ సారి సింగరేణిలో జరుగుతున్న గుర్తింపుఎన్నికల్లో ఐఎన్‌టియుసిని గెలిపిస్తే సింగరేణిలో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని యూనియన్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, వంగ లక్ష్మీపతి గౌడ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా యూనియన్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏరియా వర్క్‌షాప్‌లో మంగళవారం యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. ముందుగా టిబిజికెఎస్ నుంచి నుంచి ఐఎన్‌టియుసిలో చేరిన 80 మందికి వారు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి మనుగడ సాగించాలంటే ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసి గెలిస్తే సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం, 20లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని, పెర్క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ యాజమాన్యంచే కట్టిస్తామని, కారుణ్య నియామకాలు సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అక్రమ్, అక్బర్ అలీ, ఐ.సంపత్ రెడ్డి కృష్ణ, సైదులు, దశరథం గౌడ్, కృష్ణా రావు, ప్రవీణ్ కుమార్, శ్యాం, అనిల్, అలీ తదితరులున్నారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు పెరికేడు విద్యార్థుల ఎంపిక

రాయపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని పెరికేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 14, అండర్ 17 బాలబాలికలు సోమవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి హాకీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 16 నుండి 18 వరకు కామారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం మండల ప్రధానోపాధ్యాయులు ఉండ్రాతి సృజన్‌తేజా, పీఈటీ ఏఎం అన్వర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బానోతు రాము, అబ్బోజు నితీష్, సుతారి జాహ్నవి, పట్ల కార్తిక్, పిట్టల కీర్తన, బండపల్లి అపర్ణ, అండర్ 17 బాలురలో కొంక హరీష్ 9వ తరగతి వీరందరూ స్కూలు గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్ఐ), టోర్నమెంట్‌లో పాల్గొంటారు.

# మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా

ప్రభాతవార్త- సుబేదారి:




హనుమకొండ కాజీపేటలో పారడైజ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మినీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలను సత్కరించారు.

# తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ అండ్ బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం కలిసిన మాజీ డిసిసిబి చైర్మన్

ప్రభాతవార్త-సుబేదారి:



తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ అండ్ బిసి వెల్ఫేర్ మంత్రిగా ఎనికైనా పొన్నం ప్రభాకర్‌కి హార్దిక శుభాకాంక్షలు మాజీ డిసిసిబి చైర్మన్ శ్రీజంగా రాఘవరెడ్డి తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో నమిండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం బహుళ పక్షం మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ క్షేత్రపాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామివారికి విశేషమైన రోజు సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు ఉదయం శ్రీ అభయాంజనేయ స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, వేదమంత్రోచనాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని నూతన వస్త్రాలతో, పూలమాలలతో శోభాయమానంగా అలంకరించి సింధూర లేపనం నిర్వహించి తమలపాకులతో నాగవల్లి దళార్చన, హనుమాన్ చాలీసా పారాయణం, అష్టోత్తర శతనామార్చనలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, బూరెల స్వామి, చెన్న నర్సింగరావు, రాచకొండ వెంకటేశం, కటకం సంతోష్, చిప్పా సుధన్, చెన్న బాల సిద్దులు, భోగ పాండురంగం, కటకం శ్రీను, లోక వినయ్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అంటేనే స్కాంలు, దోపిడీలు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు టీవీ శ్యాంసుందర్‌రావు

**భువనగిరి ప్రభాతవార్త:** స్థానిక వినాయక చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సన్నిహితుడు, రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పి.వి.శ్యామ్ సుందర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు అక్రమంగా ఆదాయ పన్ను శాఖకు చెల్లించాల్సిన పన్నులు ఎగకొట్టి కూడబెట్టిన డబ్బును వెలికితీసిన కొద్ది గుట్టలు గుట్టలుగా బయటపడ్డ ఎలాంటి చలనం లేని కాంగ్రెస్ ప్రజలను ఉచితలా పేరిట మభ్యపెట్టి అక్రమంగా ఆస్తులు సంపాదించుకుంటు దేశ సంపదను దోచుకుంటున్నారని అన్నారు. భారత జోడో తరువాత దేశ సంపదను కాపాడాలని, వెంటనే ధీరజ్ సాహు రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, వేముల అశోక్, విజయ్ భాస్కర్ రెడ్డి, చందా మహేందర్ గుప్త, పిట్టల అశోక్, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రత్నపురం బలరామ్, కౌన్సిలర్స్ విజయ్ కుమార్, నర్సింహ చారి, సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, పంచెద్దుల బలరామ్, సుర్వి శ్రీనివాస్, సుధాకర్, నగేష్, రమేష్, లక్ష్మణ, వెంకటేష్, సాయి చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## భక్తుల ఆకలిని తీరుస్తున్న అన్నదాన కార్యక్రమం



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త** తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రతి నెల అమావాస్య రోజున క్షేత్రానికి పోటెత్తే భక్తుల కొరకు యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద ఉన్న శ్రీ వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా ఆలయానికి వచ్చే అందరు భక్తుల అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ ఆకలిని తీర్చుతున్నారు.కార్యక్రమంలో భాగంగా మంగళవారం సత్రం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని సత్రం అధ్యక్షులు రంగా శేఖర్ మరియు గౌరవ అధ్యక్షులు మీల సోమయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఈ విధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎంతో దూరం నుండి ప్రయాణం చేసి వచ్చిన తమకు ఈ విధంగా ఆకలిని తీరుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సత్రం నిర్వాహకులు, సిబ్బంది,పట్టణ ఆర్యవైశ్యులు నల్లగొండ శ్రీనివాస్ గీత తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో కార్తీక వనభోజనాలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం వారు ప్రతి సంవత్సరం కార్తీక మాసం చివరి వారంలో ఒకరోజు కార్తీక వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు యాదాద్రి దేవస్థానం వారు మల్లాపురంలో గల దేవస్థానం తోటలో ముందుగా శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతం నిర్వహించి, అనంతరం ఆలయ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లతో వనభోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఇంజ మహేష్



**రాజాపేట ప్రభాతవార్త:** ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఎన్టియుసి 327 భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పుష్పగుచ్చంతో, ఫోటో బహుకరణ ఇచ్చి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోత్కూరి ఐలయ్య, డివిజన్ సెక్రెటరీ గ్యార నర్సింగరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను పరామర్శించిన చిరుమర్తి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త** ఇటీవలి ప్రమాదవశాత్తు క్రింద పడినందుకు విరిగిన ఎముకకు శస్త్ర చికిత్స చేయించుకుని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్‌ను నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పరామర్శించారు.ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్ధించి ఆయన ఆశీస్సులు కేసీఆర్‌పై ఉంటాయని ఆయన కాంక్షించారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కు అందజేత



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలో పల్లెపహాడ్ గ్రామంలో ఇటీవల కాలంలో యాక్సిడెంట్‌లో బత్తిని విక్రమ అనే వ్యక్తి మరణించడం జరిగింది. వారి యొక్క బీఆర్ఎస్ సభ్యత్వాన్ని పరిశీలించి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా 2 లక్షల చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే మల్లేష్ ఆధ్వర్యంలో చెక్కును వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశరాములు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, వార్డు మెంబర్స్ వడ్డెబోయిన సుధాకర్, గజ్జెల్లి పరుశరాములు, గ్రామ నాయకులు కుస్మాని సత్యనారాయణ, అల్లంశెట్టి పరుశురాములు, కొత్తపెల్లి నరసయ్య, ఆకుల వెంకటయ్య, లక్కర్స్ సత్యనారాయణ, ముత్తినేని సత్యనారాయణ, కాలంశెట్టి సురేష్, సుబ్బురు కనకయ్య, ఆకుల అంజయ్య, మచ్చ నాగేష్, సుబ్బురు శ్రీను, కొత్తపెల్లి అశోక్, చెన్నూరు మధు, బత్తిని మహేష్, అల్లం శెట్టి రామచంద్రు, సుంకరి విరేష్, కొత్తపెల్లి కృష్ణమూర్తి, కొత్తపెల్లి వీరయ్య, సుంకరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోతంశెట్టి చక్రపాణికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెన్నార్ గార్డెన్‌లో దివంగత కాంగ్రెస్ నాయకులు పోతంశెట్టి చక్రపాణి ప్రథమ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోతంశెట్టి చక్రపాణి నీతికి నిజాయితీకి నిలువుద్దమని, కల్మషం లేని ప్రజా నాయకుడని, నిరాడంబర జీవితాన్ని గొప్ప ప్రజా సేవకుడు అని నివాళులర్పించారు. వారి రాజకీయ జీవిత ఆదర్శాలను యువత ఆదర్శంగా తీసుకొని అలాంటి నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు అంకితం అవ్వాలని కోరుకుంటూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోతన ప్రమోద్ కుమార్, టీపీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఎం పార్టీ నాయకులు బాలరాజు, సిపిఎం పార్టీ నాయకులు ఎండీ.ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్వార్ సత్యనారాయణ, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరూ పాల్గొని ఘన నివాళులర్పించారు.



